విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

గురువారం 06 నవంబరు 2025 | 8 పేజీలు

ఎస్ఆర్ఎం యూనివర్సిటీ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ ఘటనపై

ప్రత్యేక బృందంతో విచారణ చేపట్టాలి

సీపీఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు

విశాలాంధ్ర-మంగళగిరి : ఎస్ఆర్ఎం యూనివర్సిటీ హాస్టల్‌లో ఫుడ్ పాయిజనింగ్ ఘటన విచారకరమని సీపీఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. సుమారు 2000 మంది విద్యార్థులు నివసిస్తున్న ఈ హాస్టల్‌లో రెండు రోజుల క్రితం సరఫరా చేసిన చికెన్, పన్నీర్ వంటకాల వల్ల ఫుడ్ పాయిజనింగ్ కేసులు నమోదైనట్లు ప్రచారం జరుగుతుందని, ఈ ఘటనలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు అస్వస్థతకు గురికాగా, వారిలో కొంతమంది విద్యార్థులకు హాస్టల్‌లోనే చికిత్స అందించగా, మరికొంతమందిని ఆసుపత్రులకు తరలించినట్లు తెలుస్తోందన్నారు. ప్రముఖ విద్యాసంస్థలో ఇలాంటి నిర్లక్ష్యం జరగడం పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆహార నాణ్యతపై పునరావృత ఫిర్యాదులు వచ్చినప్పటికీ తగిన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని విద్యార్థులు పేర్కొంటున్నారన్నారు. వేలాది మంది విద్యార్థులు ఉన్న హాస్టల్‌లో ఆరోగ్య భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం యాజమాన్య వైఫల్యమని ఆయన విమర్శించారు. గుంటూరు జిల్లా కలెక్టర్ వెంటనే ప్రత్యేక బృందాన్ని పంపించి విచారణ చేపట్టాలని, ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని, అదేవిధంగా ఉన్నత విద్యా మండలి అధికారులు కూడా వెంటనే స్పందించి పరిశీలన జరిపి, విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై స్పష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ప్రమాదాలకు నిలయాలు డ్రైనేజీలు

అవుట్ ఫాల్ డ్రైన్ పై ఐరన్ మెష్ ఏర్పాటు చేయాలి... కబేళా సెంటర్లో సీపీఐ ధర్నా

విశాలాంధ్ర-విజయవాడ: నగరంలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీలు ప్రమాదాలకు నిలయాలుగా మారాయని తక్షణమే ఐరన్ మెష్ లు ఏర్పాటు చేయాలని సీపీఐ నగర సమితి డిమాండ్ చేస్తోంది. సితార సెంటర్ వద్ద నుండి కబేళా సెంటర్ వరకు ఉన్న అవుట్ ఫాల్ డ్రైన్ అనేకమంది ప్రాణాలను బలి కొందని , తక్షణమే ఈ డ్రైన్ పై ఐరన్ మెష్ ఏర్పాటుచేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని పార్టీ 45వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో కబేళ సెంటర్ వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యురాలు పంచదార్ల దుర్గాంబ మాట్లాడుతూ అనేకమంది చిన్నపిల్లలు, వృద్ధులు ఈ డ్రైన్ లో పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అన్నారు. సుమారు నలుగురికి పైగా ఈ డ్రైన్ లోను, అలాగే నగరంలో అనేక ప్రాంతాల్లోను, గతంలో గురు నానక్ కాలనీ, ఎన్ ఏసీ కాలని మిగతా 2 లో ...

ఎదురు మొండి బ్రిడ్జికి మోక్షం

త్వరలో దివి సీమ ప్రజల కల సాకారం.. ఎదురు మొండి బ్రిడ్జి నిర్మాణానికి వీడిన చిక్కు ముళ్ళు

బ్రిడ్జి నిర్మాణానికి అంగీకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఎన్నో దశాబ్దాలుగా దివి సీమప్రజలు కోరుకుంటున్న బ్రిడ్జి నిర్మాణ కల నెరవేరబోతుంది. గతంలో నాబార్డ్ నిధులు మంజూరు అయినప్పటికీ బ్రిడ్జి నిర్మాణంలో ఎటువంటి పురోగతి లేదు. ఉప ముఖ్యమంత్రి అవనిగడ్డ నియోజకవర్గంలో తుఫాను పర్యటన సందర్భంగా మరోసారి ఈ విషయం వెలుగులోకి వచ్చింది ఈ విషయమై బుధవారం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధ్యక్షతన డిప్యూటీ సీయం కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, అవనిగడ్డ ఎం ఎల్ ఏ బుద్ధ ప్రసాద్, కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ, ఆర్ అండ్ బి ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సుమారు పది గ్రామాల ప్రజలు తమ ప్రతి అవసరానికి పంటు ద్వారా ప్రయాణం చేయాల్సి వస్తుంది. గర్భిణీ స్త్రీలకు సరైన సహాయం అందే పరిస్థితి లేదు. తుఫాను లాంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో జిల్లా యంత్రాంగం సహాయ పనులకు కూడా ఇబ్బంది జరుగుతోంది. గతంలో మిగతా 2 లో ...

ఎన్‌హెచ్ 65 విస్తరణలో మార్పులు

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఎలివేటెడ్ కారిడార్...

ఉమ్మడి కృష్ణా జిల్లాల కలెక్టర్లు డాక్టర్ జి. లక్ష్మీశ, డి.కె.బాలాజీ

విశాలాంధ్ర-విజయవాడ: ఎన్ హెచ్ 65ను విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు ఆరు వరుసలుగా విస్తరించే ప్రతిపాదనల్లో మార్పులు అవసరమని ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్లు డాక్టర్ జి.లక్ష్మీశ, డి. కె.బాలాజీలు అభిప్రాయపడ్డారు. బుధవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ల నేతృత్వంలో ఎన్ హెచ్ 65 విస్తరణ ప్రతిపాదనలపై ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రజా ప్రతినిధులు, ఎన్ హెచ్ ఎ ఐ, మెట్రో రైల్ అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ హెచ్ 65 విస్తరణకు సంబంధించి మెట్రో అధికారులతో కలిసి మూడు డిజైన్స్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రస్తుత డిజైన్ లో బెంజ్ సర్కిల్ నుంచి చినఓగిరాల వరకు ఉన్న ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించలేదని చెప్పారు. ప్రతిపాదించిన మిగతా 2 లో ...

కార్తీక పౌర్ణమి ఆలయాల వద్ద

పటిష్టమైన బందోబస్తు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): కార్తీక పౌర్ణమి సందర్భంగా పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు ఎన్టీఆర్‌జిల్లాలోని ప్రధాన దేవాలయాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. భక్తులు తెల్లవారుజామున నుండే నదిలో పుణ్యస్నానలు అచరించి, దేవాలయాలలో దర్శనం చేసుకుంటారని ఈక్రమంలో ఘాట్ల వద్ద, దేవాలయాల వద్ద భద్రత దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రణాళికబద్దంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. స్నానల ఘాట్ వద్ద అధికారులు వారి సిబ్బందితో బెల్‌హెల్లర్స్ ద్వారా భక్తులకు సూచనలు అందిస్తూ, రద్దీ ప్రాంతాలను పర్యవేక్షిస్తూ భక్తులు దీపాలు వెలిగిస్తూ, పూజలు చేస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని అస్వాదించే విధంగా చర్యలు తీసుకున్నారు. అవసరమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం ద్వారా, డ్రోన్ కెమెరాల ద్వారా భక్తుల రద్దీని పర్యవేక్షించి అధికారులు సిబ్బందికి తగిన సూచనలు చేశారు.

డ్వాక్రా సంఘాలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారీయా

విశాలాంధ్ర-ఫిరంగిపురం : డ్వాక్రా సంఘాల సభ్యులు ప్రభుత్వం ద్వారా అందజేస్తున్న స్వయం ఉపాధి పథకాల ద్వారా ఆర్థికంగా స్వావలంబన సాధించి జీవనోపాధులను మెరుగుపరుచుకోవాలని గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారీయా అన్నారు. బుధవారం ఫిరంగిపురం మండలంలో పర్యటించిన ఆమె అమీనాబాద్ గ్రామంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు బ్యాంకు లింకేజీ రుణాలతో ఏర్పాటు చేసుకున్న చిరు వ్యాపార దుకాణాలను పరిశీలించి లబ్ధిదారులు పొందుతున్న ఆదాయ లాభాలు, జీవనోపాదుల మెరుగుదల వివరాలను లబ్ధిదారులు స్వయంగా కలెక్టరుకు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళా సాధికారిక లక్ష్యంగా సంకల్పించి మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదాలకు నిలయాలు డ్రైనేజీలు

కళ్యాణ మండపం వెనుక భాగంలో ఒక బాలుడు చనిపోవడం, వంటి దురదృష్టకరమైన ఘటనలు జరిగినప్పటికీ నగరంలో దురదృష్టకరమైన ఘటనలు జరిగినప్పటికీ నగరంలో అధికారులు స్పందించకపోవడం శోచనీయం, ఇంటి పన్నులు ఆలస్యమైతే వడ్డీలు వేసి వసూలు చేస్తున్న నగరపాలక సంస్థ అధికారులు ఇంతమంది ప్రాణాలు కోల్పోతున్నప్పటికీ ఈ డ్రైన్ మీద మెస్ ఏర్పాటు చేయకపోవడం దారుణమని మండిపడ్డారు. తక్షణమే నగరపాలకు సంస్థ అధికారులు మెష్ లు ఏర్పాటు చేయకపోతే స్థానిక ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం పార్టీ నగర కార్యవర్గ సభ్యులు బుద్దె రాజా మాట్లాడుతూ గత 15 సంవత్సరాల క్రితం నాటి కార్పొరేటర్ జి. కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ అవుట్ పాల్ ట్రైన్ నిర్మాణం జరిగిందని తెలిపారు. ఆనాడే నాటి కమిషనర్ ఈ డ్రైన్ మీద ఐరన్ మెస్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. కానీ నేటి వరకు ఏర్పాటు చేయలేదని విమర్శించారు.స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా ఈ విషయం పట్టించుకోవటం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు కంచర్ల భార్గవ్, డివిజన్ సహాయ కార్యదర్శి అంజూర్ సూరిబాబు, స్థానిక నాయకులు పడాల తౌడమ్మ, ఏ లక్ష్మి, గోమతోటి రాంబాబు,నక్కా నాగేశ్వరావు, నాయుడు బి.శాంతి, ఎ.సామ్రాజ్యం, ఎస్ కె.మున్నీ, అప్పాయమ్మ, వల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎదురు మొండి బ్రిడ్జికి మోక్షం

మంజూరు అయిన 109 కోట్లకు అదనంగా అవసరం అయిన మరో 51 కోట్ల ను(రాష్ట్ర మూలధన పెట్టుబడుల పై ప్రత్యేక సహాయం) ద్వారా మంజూరు చేయించడానికి ఉప ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు. ఇందుకు అవసరం అయిన పర్యావరణ అనుమతుల శాఖ కూడా పవన్ కళ్యాణ్ దగ్గర ఉండటం వలన అందుకు అవసరమైన అనుమతులు వెంటనే వచ్చే అవకాశం ఉంది. త్వరలో నిధులు మంజూరు కాగానే సంబందించిన ఎస్టిమేట్స్ తయారుచేసి పనులు ప్రారంభించడం జరుగుతుంది. ఎదురు మొండి బ్రిడ్జికి సాస్కి నిధులు మంజూరు చేసినందుకు గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఎంపీ బాలశౌరి మరియు అవనిగడ్డ ఎం ఎల్ ఏ బుద్ధ ప్రసాద్ కృతజ్ఞతలు తెలియ చేశారు.

ఎన్‌హెచ్ 65 విస్తరణలో మార్పులు

వెహికల్ అండర్ పాస్ లు తక్కువగా ఉన్నాయని, వీటిని పెంచే అవకాశాలపై అధ్యయనం చేయాలన్నారు.కృష్ణా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఎలివేటెడ్ కారిడార్ ఉత్తమమన్నారు. విజయవాడ నగర శివారు ప్రాంతాల నుంచి ట్రాఫిక్ పెరుగుతుందని, పోర్ట్ ట్రాఫిక్ కూడా కలిస్తే మరింత రద్దీగా మారుతుందని, కనుక ఎలివేటెడ్ కారిడార్ పై దృష్టి సారించాలన్నారు. జనావాసాలు లేని చోట డ్రైనేజీలు నిర్మించలేదని, దీనివల్ల సమస్యల ఉత్పన్నమవుతున్నాయని చెప్పారు. ఓ ఆర్ ఆర్, మెట్రో ప్రాజెక్టులతో ఎన్ హెచ్ 65 విస్తరణను ముడి పెట్ట వద్దన్నారు.ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోడె ప్రసాద్, వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ ఎన్ హెచ్ 65ను ఎన్ హెచ్ 16 తో అనుసంధానించాలని, దీనికై మూడుచోట్ల రహదారులు నిర్మించాలని సూచించారు. వెహికల్ అండర్ పాస్ లను పెంచాలని, రహదారి పై వీధిదీపాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. కొన్ని అండర్ పాస్ లలో నీరు నిలుస్తోందని దీనిపై ఎన్ హెచ్ ఏఐ అధికారులు దృష్టి సారించాలని చెప్పారు. అన్ని కూడళ్లలో బెల్ మౌత్ లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.ఇలక్కియ, కృష్ణాజిల్లా సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్, ఎన్టీఆర్ జిల్లా రెవెన్యూ అధికారి ఎం.లక్ష్మీ నరసింహం, విజయవాడ ఆర్డిఓ చైతన్య, ఎన్ హెచ్ ఏ ఐ పీడీ విద్యా సాగర్, మెట్రో రైలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

మహిళలను పారిశ్రామిక వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు స్వయం ఉపాధి కోసం అనేక పథకాలను ఏర్పాటు చేశారని మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెంది ఉన్నత స్థానాలకు ఎదగాలని ముఖ్య ఉద్దేశ్యమని కలెక్టర్ గుర్తుచేశారు. బాలిక వివాహాలకు అవకాశం లేకుండా పిల్లలను ఉన్నత చదువులు చదివించి ఆర్థికంగా స్థిరపడాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వం అందించే ఈ అవకాశాలను సమాజంలో ప్రతిఒక్కరికి తెలియజేసి ప్రోత్సహించి అభివృద్ధి చెంది స్వర్ణాంధ్రవిజన్ 2047లో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఉపాధి పథకం, డీఆర్‌డీఏ వెలుగు ప్రాజెక్టు ద్వారా సంయుక్తంగా మహిళలకు మునగసాగు ద్వారా దిగుబడి సాధించి అభివృద్ధి చెందేందుకు రూ.1.60 లక్షలు సబ్సిడీ రుణాలు పొందిన మునగసాగు చేసే మహిళలకు మునగసాగు విత్తనాలను కలెక్టర్ అందజేశారు. అదేవిధంగా ఇటీవల సంభవించిన తుఫానుకు నష్టం జరిగిన పత్తి పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడి నష్టాలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అమీనాబాద్ నుంచి కొండవీటి ఘాట్ రోడ్డు వరకు నిర్మిస్తున్న ఆర్ అండ్ బీ రహదారిని పరిశీలించారు.

'మొంథా' బాధితులకు సాయం

విశాలాంధ్ర-మచిలీపట్నం: మండల పరిధిలోని బీచ్ దగ్గరలోని మేకావానిపాలెంలో ఇటీవల సంభవించిన మొంథా తుఫాను కారణంగా, చెట్లు విరిగి, ఇంటి పైకప్పుమీదపడి దెబ్బతిన్న నిరుపేద కుటుంబానికి బుధవారం ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, మచిలీపట్నం డివిజన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు , గృహోపయోగ వస్తువులు, బియ్యం, దుప్పట్లు, బట్టలు, టవల్స్, కొంత నగదు అంద చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎల్ఐసి మచిలీపట్నం డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ డాక్టర్ జి.సుధాకర్ బాబు అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాజిక బాధ్యతగా ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, మచిలీపట్నం డివిజన్, ముందుకు వచ్చి, ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం బహుదా అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి, జి.కిషోర్ కుమార్ కార్యక్రమం ని ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో, ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి, జి.కిషోర్ కుమార్,యూనియన్ నాయకులు, డి. వాసు, ఏ. శ్రీనివాస రావు, ఏ. మల్లి కార్జున ప్రసాద్ స్థానిక ఊరు పెద్దలు వాలిశెట్టి తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.

కోనేరు హంపి చేతుల మీదుగా కొత్త హుండాయ్ వెన్యూ ఆవిష్కరణ

విశాలాంధ్ర- విజయవాడ: ప్రసాదంపాడులోని లక్కి హుండాయ్ షోరూం నందు కొత్త హుండాయ్ వెన్యూను ఘనంగా ఆవిష్కరించారు. భారత చెస్ గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై తాజా మోడల్ ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్కీ హ్యుందాయ్ మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్ సందీప్ ఉస్మాన్ మాట్లాడుతూ ఆల్-న్యూ హుండాయ్ వెన్యూ భద్రత, టెక్నాలజీ, సౌకర్యాల విషయంలో కొత్త ప్రమాణాలను స్థాపించింది. వినియోగదారుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని డిజైన్ చేసిన ఈ మోడల్‌ను విజయవాడ కస్టమర్లకు అందించడం మా గర్వకారణమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పవర్‌లిఫ్టర్ , వెయిట్‌లిఫ్టర్ మిస్ సాదియా అల్మాస్ షేక్, ఏపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కె. నాగుల్‌మీరా ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో లక్కీ హ్యుందాయ్ జనరల్ మేనేజర్ మిస్టర్ రోహిణీ కుమార్, సేల్స్ హెడ్ మిస్టర్ శ్రీను బాబు, హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ సీనియర్ మేనేజర్ మిస్టర్ డీ. ధీరజ్ స్వరూప్, ఇన్‌స్టిట్యూషనల్ హెడ్ మిస్టర్ అఖద్ ప్రతాప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీని కలిసిన డీసీపీ కృష్ణకాంత్ పాటిల్

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ.రాజశేఖరబాబును డీసీపీ కృష్ణకాంత్ పాటిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సాధారణ బదిలీల నేపథ్యంలో విశాఖపట్నం లా అండ్ అర్డర్ డీప్యూటీ పోలీస్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తూ ఎన్టీఆర్ జిల్లా లా అండ& అర్డర్ డీసీపీగా బదిలీ పై వచ్చారు.ఈనేపథ్యంలో సీపీని మర్యాదపూర్వకంగా కలిసి పులగుచ్చం అందచేసి అనంతరం బాధ్యతలు స్వీకరించారు.

ఇండస్ట్రియల్ ట్రాన్సిషన్ యాక్సిలరేటర్ ఇండియా ప్రాజెక్ట్ సపోర్ట్ ప్రోగ్రామ్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ: కాప్28లో ప్రారంభించబడిన గ్లోబల్ మల్టీ-స్టేక్‌హోల్డర్ ఇనిషియేటివ్ అయిన ఇండస్ట్రియల్ ట్రాన్సిషన్ యాక్సిలరేటర్ (ఐటీఏ), ఐటీఏ ఇండియా ప్రాజెక్ట్ సపోర్ట్ ప్రోగ్రామ్‌ను అధికారికంగా ప్రారంభించడంతో పాటు, భారతదేశ భారీ-ఉద్గార పరిశ్రమలను డీకార్బనైజ్ చేసే దిశగా చర్యను ఉత్ప్రేరకపరచడంలో సహాయపడటానికి తాజాగా తన ఇండియా ఇన్‌సైట్స్ బ్రీఫింగ్, 'అన్‌లాకింగ్ ఇండియాస్ క్లీన్ ఇండస్ట్రియలైజేషన్ ఆపర్చునిటీ'ని విడుదల చేసింది. ప్రాజెక్ట్ సపోర్ట్ ప్రోగ్రామ్ రసాయనాలు, ఉక్కు, సిమెంట్, అల్యూమినియం, ఏవియేషన్ మరియు షిప్పింగ్ రంగాలలో క్లీన్, తక్కువ-కార్బన్ వృద్ధిపై దృష్టి సారించి, పెట్టుబడి సంసిద్ధత వైపు భారతదేశ ప్రధాన పారిశ్రామిక ప్రాజెక్టులను వేగవంతం చేస్తుంది. బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బీసీజీ) సహకారంతో అభివృద్ధి చేయబడిన ఇండియా ఇన్‌సైట్స్ బ్రీఫింగ్, పరిశ్రమ మరియు ప్రపంచ సలహాదారుల నుండి నైపుణ్యాన్ని కలిపిస్తుంది. ఇది భారతదేశం యొక్క స్వచ్ఛమైన పారిశ్రామిక సామర్థ్యాన్ని హైలైట్ చేస్తుంది. చైనా, అమెరికా తర్వాత భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద తక్కువ-మరియు దాదాపు-సున్నా-ఉద్గార పారిశ్రామిక ప్రాజెక్టుల పైప్‌లైన్‌ను కలిగి ఉందని నివేదిక కనుగొంది, ఇది స్థిరమైన పారిశ్రామిక అభివృద్ధిలో దేశం పెరుగుతున్న నాయకత్వానికి నిదర్శనం.

డోకిపర్రు మహాక్షేత్రంలో కన్నుల పండువగా కోటి వత్తికా దీపోత్సవం

విశాలాంధ్ర-డోకిపర్రు (గుడ్లవల్లేరు) : కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు మహాక్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని బుధవారం కోటి వత్తికా దీపోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పీవీ కృష్ణారెడ్డి, సుధ దంపతుల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ. పీ నాగిరెడ్డి, ప్రసన్న, నాగేశ్వర రెడ్డి, వెంకటలక్ష్మి దంపతులు, ఇతర కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు , గ్రామ ప్రజలు, భక్తులు ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కోటి వత్తికా దీపోత్సవంలో పాల్గొన్న వారికి అవసరమైన పూజా సామాగ్రిని ఆలయ ధర్మకర్తలు కృష్ణారెడ్డి, సుధ దంపతులు ఉచితంగా అందచేశారు. కార్తీక దీపోత్సవాన్ని పురస్కరించుకుని మహాక్షేత్రంలో బుధవారం ఉదయం అభిషేకం, అర్చన కైంకర్యాలు, ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. మహాక్షేత్రంలో వైఖానస భగవత్ శాస్త్రానుసారంగా కార్తీక మాసం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని కోటి వత్తికా దీపోత్సవాన్ని వేద పండితులు నిర్వహించారు. మహాక్షేత్రంలో నిత్య, పక్ష, మాస, అర్థ సంవత్సర, సంవత్సర ఉత్సవాలు ఆలయ ధర్మకర్తలు నిర్వహిస్తున్నారు. కార్తీక పౌర్ణమి, వరలక్ష్మి వ్రతం వంటి ప్రత్యేక రోజుల్లో దేశం, రాష్ట్రంతోపాటు ప్రత్యేకంగా డోకిపర్రు పరిసర ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి, పంటలు అభివృద్ధి చెందాలని పూజలు నిర్వహించటం ఆనవాయితీగా వస్తోంది. కార్తీక మాసంలో శివుడు, విష్ణువును ప్రత్యేకంగా ఆరాధిస్తుంటారు. కార్తీక మాసంలో ప్రతిరోజూ ఎవరికి వారు తమ తమ గృహాల్లో ప్రత్యేకంగా దీపారాధన చేస్తుంటారు. కార్తీక పౌర్ణమి రోజున తమ ఇష్ట దైవాన్ని స్మరించుకుంటూ ఆయంలో కార్తీక దీపాన్ని ఒకసారి వెలిగిస్తే ప్రతిరోజూ వెయ్యి దీపాలు వెలిగించినంత పుణ్యం వస్తుందని ఆలయ పూజారులు , వేద పండితులు వివరించారు. ఇలా చేయటం వ్లల భక్తులకు అష్ట ఐశ్వర్యలు సిద్ధిస్తాయని వేద పండితులు వివరించారు.కార్తీకమాసం అంటే దీపం. దీపం అంటే దైవస్వరూపం. కార్తీక మాసంలో ఒక్క దీపం వెలిగించినా కోటిదీపాలు వెలిగించి నట్లే. అందువల్లే కోటి వత్తికా దీపోత్సవాన్ని నిర్వహించారు. కార్తీక మాసంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో ఒక్కో ప్రమిదలో 365 వత్తులతో దీపోత్సవాన్ని నిర్వహించారు. . కార్తీక మాసోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

ప్రపంచ సామాజిక ఆవిష్కరణతో సామాజిక మార్పు

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ప్రపంచ వ్యాప్తంగా సామాజిక మార్పు, న్యాయం, స్థిరమైన అబి వృద్ధికి కృషి చేస్తున్న ఆవిష్కర్తల కృషిని గుర్తించేందుకు ఈనెల 8న గ్లోబల్ సోషల్ ఇన్నోవేషన్ డే 2025" (అంతర్జాతీయ సామాజిక ఆవిష్కరణ దినోత్సవం) దేశవ్యాప్తంగా జరుపుకోనున్నట్లు న్యాయవాది, మానవ హక్కుల కార్యకర్త ఎలమందల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం గాంధీనగర్‌లోని పద్మావతి ఫంక్షన్ హాల్లో "గ్లోబల్ సోషల్ ఇన్నోవేషన్ డే 2025" ("అంతర్జాతీయ సామాజిక ఆవిష్కరణ దినోత్సవం") సందర్భంగా హెల్ప్ సంస్థ,క్యాటలిస్ట్ న్ ఆంధ్రప్రదేశ్ చాప్టెర్ సంయుక్తంగా ఒక సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నేటి నుండి 9 వరకు జరుపుకోనున్న ఈ కార్యక్రమం ద్వారా సామాజిక ఆవిష్కరణల ప్రాధాన్యాన్ని ప్రోత్సహించడం, వాతావరణ మార్పు, నీటి వనరులు, విద్యా అవకాశాలు, సామాజిక న్యాయం వంటి రంగాల్లో మార్పు తీసుకొస్తున్న నాయకులను ముక్యంగా కమ్యూనిటీ స్థాయి నుంచి నాయకులను కూడా గుర్తించడం ప్రధాన లక్ష్యం అన్నారు. క్యాటలిస్ట్ 2030 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతినిధి, హెల్ప్ సంస్థ కార్యదర్శి రామమోహన్ నిమ్మ రాజు మాట్లాడుతూ, క్యాటలిస్ట్ 2030 అనేది ప్రపంచ వ్యాప్తంగా తమ తమ ప్రాంతాల్లో స్థానికంగా గుర్తించిన సామాజిక సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్న లేదా అలాంటి సామాజిక రుగ్మతలను రూపు మాపేందుకు సహాయ సహకారాలను అందిస్తున్న చిన్న చిన్న వ్యాపారులు ప్రచారం ద్వారా ఒక ఉద్యమంగా మొదలై ఇప్పుడు సామాజిక ఆవిష్కరణ రంగంలో ఒక శక్తిగా మారిందన్నారు.విముక్తి రాష్ట్ర నాయకురాలు లక్ష్మీ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా మనం మన కమ్యూనిటీని గౌరవించు కొందాం. మీరు నమ్మే మార్పుకు కారణమైన వ్యక్తులను, ఆ మార్పు కోసం వారు చేపట్టిన కార్యక్రమాన్ని ట్యాగ్ చేసి, ఫార్వర్డ్' చేయండని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు,ప్రభుత్వాలు, స్థానిక వ్యాపారులు, అందరు కలిసినప్పుడు వ్యవస్థాత్మక మార్పు సాధ్యమవుతుంది అని అన్నారు. దీని ద్వారా సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ సాధించడంలో సహకారం లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నగరంలోని వ్యాపార వేత్తలు, సమాజ సేవకులు, హెల్ప్ ప్రోగ్రాం మేనేజర్ పవన్ కుమార్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వి.భాస్కర రావు పాల్గొన్నారు.

సురేంద్రనాథ్ మృతికి మంత్రి రవీంద్ర సంతాపం

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : గ్రీన్‌కో అధినేత చలమలశెట్టి సురేంద్ర నాథ్ అకాల మరణం పట్ల మంత్రి కొల్లు రవీంద్ర విచారం వ్యక్తం చేశారు. వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపి వల్లభనేని బాలశౌరి, కొనకళ్ళ బుల్లయ్య, గోల్డ్‌ప్రిన్స్ చలమలశెట్టి నరసింహారావు మరియు ప్రముఖ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

విశాలాంధ్ర పెదపారుపూడి : స్థానిక పోలీస్ స్టేషన్ పనితీరును గుడివాడ డి.ఎస్.పి ధీరజ్ వినీల్ బుధవారం రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి ఏటా వార్షిక తనిఖీలలో భాగంగా పోలీస్ స్టేషన్లో నమోదు అవుతున్న కేసులను, శాంతి భద్రతలు వాటి వివరాలను సంబంధిత పోలీస్ అధికారులను డి.ఎస్.పి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఐ సుభాకర్, ఎస్సై ప్రవీణ్ కుమార్ రెడ్డి, ట్రైనింగ్ ఎస్సై విజయ్ భాస్కరరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మరోక కిడ్నీ బాధితుడి మృతి

విశాలాంధ్ర-ఎ కొండూరు : కిడ్నీ మరణాలతో ఎ కొండూరు మండలం మరొకసారి ఉలిక్కిపడింది. వారం రోజులు వ్యవధిలో ముగ్గురు కిడ్నీ వ్యాధి గ్రాస్తులు మృతి చెందటంతో మండలంలో ఉన్న గిరిజన తండాలు గ్రామాల కిడ్నీ వ్యాది గ్రాస్తులు భయందోళనలు చెందుతున్నారు. ఎ కొండూరు మండలం కృష్ణా రావు పాలెం పంచాయతీ పరిధి లో గల మన్సింగ్ తండా కు చెందిన కిడ్నీ వ్యాధి గ్రాస్తుదు భరోతు ధర్మ (35)మంగళవారం రాత్రి చీమలపాడు లోని ఒక ప్రైవేట్ హాస్పటల్ లో మృతి చెందినట్లు మృతిని భార్య భరోతు బుజ్జి తెలిపారు.. సేకరించిన వివరాలు ప్రకారం ధర్మ ఐదు సంవత్సరాలు గా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ రెండు సంవత్సరాలు గా మండల ప్రాధమిక వైద్యశాలలో మినీ యాలిసిస్ కేంద్రం లో డయాలసిస్ చేపిస్తున్నట్లు తెలిసింది కూలి నాలి చేసుకునే మాకు అంటువ్యాధిల వ్యాపిస్తున్న ఈ కిడ్నీ జబ్బులతో మా ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నయి అని కిడ్నీ భాదిత కుటుంబాలు కన్నీరు మున్నీరు గా విలపిస్తున్నారు మృతి చెందిన ధర్మ కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం రూ 10 వేల ఆర్థిక సహాయాన్ని గ్రామ వీఆర్వో రాణి కుటుంబాసభ్యలుకు అందచేశారు.

దేవాలయాల్లో జ్వాలాతోరణం



విశాలాంధ్ర, కూచిపూడి : కార్తీక పౌర్ణమి సందర్భంగా దేవాలయాలలో బుధవారం రాత్రి జ్వాలా తోరణం, సహస్ర దీపాలంకరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా దేవాలయాల వద్ద గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరైనారు. కూచిపూడి లోని శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయం లో మంగళ వాయిద్యాలతో అర్చకులు ఉత్సవమూర్తులను జ్వాలాతోరణం కిందగా మూడుసార్లు మంత్రోచ్చరణలతో ప్రదక్షిణలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి వచ్చిన భక్తులతో దేవాలయ ప్రాంగణం జ్వాలాతోరణం నిర్వహించిన ప్రాంతం కిటకిటలాడాయి.

శ్రీ వేణుగోపాల స్వామి వారి మాస కళ్యాణం

విశాలాంధ్ర-గంపలగూడెం : నెమలిలోని శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానము నందు కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం నాడు శ్రీ వేణుగోపాలస్వామి వారికి మాస కళ్యాణం ఆలయ అర్చకులు తిరునగరి. గోపాలచార్యులు వేదమంత్రాలతో స్వామివారికి ప్రత్యేక అలంకరణలతో ఘనంగా నిర్వహించారు. ఈ మాస కళ్యాణము నందు 9 మంది దంపతులు పీటల మీద కూర్చుని స్వామివారికి కన్యాదానం గావించారు. ఈ మాస కళ్యాణము నందు దేవస్థానం మాజీ చైర్మన్ బెల్లం. మధుసూదనరావు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చోరగుడి-గుడపాడు రోడ్‌కి రూ.205 లక్షలు



విశాలాంధ్ర -పమిడిముక్కల: చోరగుడి నుండి గోపాలకృష్ణపురం మీదుగా గుడపాడు రహదారి కి ఎట్టకేలకు మోక్షం వచ్చింది. బుధవారం సదరు రహదారి కి ఎమ్మెల్యే వర్ల కుమార రాజా శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా గుడపాడు రహదారి అధ్వాన్నంగా తయారై ప్రజలు నానా ఇబ్బందులూ పడుతూ గత ప్రభుత్వానికి ఎన్ని సార్లు విన్నవించినా పెడ చెవిన పెట్టారని.కూటమి ప్రభుత్వం సదరు రహదారి కి రూ.205లక్షలు నిధులు మంజూరు చేసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందిమళ్ళ పూర్ణ కుమారి, తెదేపా నాయకులు రాజులపాటి శ్రీనివాసరావు కె.సుబ్రమణ్యేశ్వర రావు లింగమనేని బాబురావు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జీవ ఎరువులతో భూమికి రక్ష

విశాలాంధ్ర -విజయవాడ: రసాయన ఎరువుల స్థానంలో జీవ ఎరువులను ప్రోత్సహించాలని, వీటిని విరివిగా వాడేలా రైతుల్ని చైతన్య పరచాలని జ కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులకు సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో జరిగిన జిల్లాస్థాయి భూమాత రక్షణ కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వ తేదీ నాటికి కమిటీలను ఏర్పాటుచేసి గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లాస్థాయి భూమాత రక్షణ కమిటీ సభ్యులయిన జడ్పీ సీఈవో కె.కన్నమ నాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి డిఎంఎఫ్ విజయ కుమారి, పోలీస్ అధికారి తిరుమలేశ్వర రెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి త్రినాథ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రవి కిషోర్, ఏ డి ఏ అనిత, ఎరువుల కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన కార్యాలయంలోకి ఏపీ ఎఫ్.సి.సి.ఐ

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఏపీ ఎఫ్ సి.సి.ఐ) నూతన కార్యాలయం బుధవారం ప్రారంభించారు. బుధవారం ఉదయం బి.ఆర్.టి.ఎస్ రోడ్డులో ఉన్న శ్రీ సాయి భగవతి టవర్స్‌లో ప్లాట్ నెంబర్ 302లో కార్యాలయాన్ని ఏపీ ఎఫ్ సి.సి.ఐ అధ్యక్షులు వక్కలగడ్డ భాస్కరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ పి.ఎస్.ఎల్.ఎన్ వరప్రసాద్,వైస్ ప్రెసిడెంట్ బొప్పూడి రామకృష్ణ,పొన్నూరు రాంకుమార్, సందీప్, మహేంద్ర సీఈవో,ఇతర ఏపీ ఎఫ్.సి.సి.ఐ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో తైక్వాండో పోటీల్లో సెయింట్ జోసఫ్ విద్యార్థులు



విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో విజయవాడ గుణదలలోని సెయింట్ జోసఫ్ విద్యార్థులు పతకాలు సాధించినట్లు స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ షైనీ టోమ్స్ పేర్కొన్నారు. ఇటీవల జరిగినా ఎస్‌జీపీ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో స్కూల్ విద్యార్థులు కాంస్య పతకాలు పాటు సిల్వర్ పతకాలు సాధించారని తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులకు కోచ్ ఎం.అంకమ్మరావు, కరస్పాండెంట్ ఫాదర్ ఎం.వరప్రసాద్ అధినందించారు.

పతకాలు సాధించిన విద్యార్థులు విరే...

అండర్ 14 బాలుర విభాగంలో ఆర్. అకిలేష్ (38కేజీ) సిల్వర్ పతకం, అండర్ 14 బాలిక విభాగంలో అక్షిత (32కేజీ) కాంస్యం, అండర్ 17 బాలుర విభాగంలో గణేష్ కుమార్ (59కేజీ) సిల్వర్ పతకం సాధించారు.

ఘాట్లు వద్ద యాత్రికులకు ఇబ్బంది కలగరాదు

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : కార్తీక పౌర్ణమి సందర్భంగా వచ్చే యాత్రికులకు ఘాట్లు వద్ద ఎటువంటి ఇబ్బంది కలగరాదని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సంబందిత అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా కృష్ణవేణి ఘాట్, వినాయకుని గుడి, కెనాల్ రోడ్, దుర్గా ఘాట్ ప్రాంతాల్లో కమిషనర్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా అమ్మవారి దర్శనానికి వచ్చే యాత్రికులకు ఏవిదమైన సమస్యలు లేకుండా చూడాలని, ఘాట్ల వద్ద పారిశుధ్య నిర్వహణ ఖచ్చితంగా జరగాలని, తాత్కాలిక మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, యాత్రికులకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. అన్న క్యాంటీన్లలో ఎటువంటి మరమ్మతులు ఉండరాదని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఏఎన్ఆర్ కళాశాల వత్రోత్సవ వేడుకలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - గుడివాడ : వచ్చే నెల 16,17,18 తేదీల్లో గుడివాడ ఏఎన్నార్ కళాశాలలో వజ్రోత్సవ వేడుకలను విజయ వంతం చేయాలని ఏఎన్ఆర్ కళాశాల కమిటి కార్యదర్శి కెఎస్ అప్పారావు కోరారు. బుధవారం స్థానిక ఏఎన్ఆర్ కళాశాలలో కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో అయన మాట్లాడుతూ డిసెంబర్ 16,17,18 తేదీల్లో గుడివాడ పట్టణంలోని ఏఎన్ఆర్ కళాశాల వజ్రోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో పూర్వ విద్యార్థులు భాగస్వాములు కావాలన్నారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంక య్యనాయుడు, మంత్రి లోకేష్, ఈనాడు కిరణ్, అక్కినేని నాగార్జున తదితర ప్రముఖులు వేడుకల్లో అతిథులుగా హాజరవుతారన్నారు.

CHANGE OF NAME

I, **RAJYALAKSHMI GADDAM** (Old Name) **W/o GADDAM ESWARA RAO,** Resident of D.No. 40-12-5/4, Flat No. A3, 4th Floor, AB Residency, Ramaswamy Street, Eenadu Backside, Padamata Lanka, Vijayawada, NTR District, A.P. - 520010, India. I have changed my name as **GADDAM RAJESWARI** (New Name) **W/o GADDAM ESWARA RAO,** Hereafter my name is known as **GADDAM RAJESWARI** (New Name) **W/o GADDAM ESWARA RAO.**

CHANGE OF SURNAME

I, GOTTIJPARTHI PANDU RANGA RAO (Old Name), **S/O. GOTTIPARTHI ANJANEYULLU,** Resident of Flat No.3B, Third Floor, Mahima Apartments, Pattelavari Street, Ramavarapaddu, Vijayawada Rural, NTR Dist, Andhra Pradesh. I have Changed my surname as **GOTTIPARTHI PANDU RANGA RAO** (New surname), **S/O. GOTTIPARTHI ANJANEYULLU,** Hereafter my name is Known as **GOTTIPARTHI PANDU RANGA RAO** (New Name), **S/O. GOTTIPARTHI ANJANEYULLU.**

సముద్రునికి మంత్రి కొల్లు రవీంద్ర పూజలు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని బుధవారం తెల్లవారుఝామున 5 గంటలకే మంత్రి కొల్లు రవీంద్ర మంగినపూడి బీచ్‌లో ప్రముఖ వేద పండితులు విష్ణుబొట్ల సూర్యనారాయణశర్మ ఆద్వర్యంలో సముద్రునికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల మంత్రోచ్చారణల మద్య కాగడాతో సముద్రదీపం వెలిగించి, పసుపు, కుంకుమ, పూలు, హారతులతో సముద్రునికి స్వాగతం పలికారు. స్వయంగా మంత్రి భక్తులతో కలిసి పవిత్ర సముద్ర స్నానమాచరించి స్నాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మీడియా ప్రతినిదులతో మాట్లాడుతూ కార్తీకమాసం భక్తి శ్రద్దలతో జరుపుకు నే పవిత్రమైన మాసమని, ఈ మాసంలో భక్తులు ఉపవాసాలు, దీపారాధనలు చేయడం ఆనవాయితీ అన్నారు. ఈ కార్తీకపౌర్ణమికి ఒక ప్రత్యేకత ఉందని, ఆ రోజున నోములు నోచుకోవడం, సముద్ర స్నానాలు చేయడం, సముద్రతీరంలో దీపారాధన చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తొలిసారి 5మంది వేదపండితులతో సముద్రహారతి, భక్తులు హారతిని చూసి భక్తిపారవశ్యం పొందడం, సముద్రుడు కరుణాసాగరుడుగా భక్తుల ఎడల కరుణచూపి కాపాడాలని కోరుతూ పండితులు ఆరాధించారు. వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఆర్డబ్ల్యూఎస్ ఆధ్యర్యంలో భక్తులకు ఉచితంగా మంచినీటి ప్యాకెట్లు సరఫరాచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వివి. నాయుడు, జిల్లా పర్యాటక అధికారి రామ్‌లక్ష్మణ్, డిఎస్‌పి సిహెచ్. రాజా, తహసీల్దార్ నాగభూషణం, ఎంపిడిఓ వెంకటేష్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ దిలీప్ కుమార్, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పివి. ఫణి కుమార్, మెరైన్ ఎస్ఐ సుభాష్ చంద్రబోస్, విద్యుత్ శాఖ ఏఈ రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, తదితర అధికారులు, అనధికారులు మరియు విరివిగా భక్తులు పాల్గొన్నారు.

భవనిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి

విశాలాంధ్ర -విజయవాడ: భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ను పునర్ధరించాలని కోరుతూ సితార సెంటర్ చెరువు సెంటర్ నాలుగు స్తంభాల సెంటర్ వద్ద బుధవారం భవన నిర్మాణ కార్మికులు సంతకాల సేకరణ చేపట్టారు. విజయవాడ బిల్డింగ్ వర్కర్ యూనియన్ నగర అధ్యక్షుడు బెవర శ్రీనివాసరావు , నగర కార్యదర్శి చీర్ల రామస్వామి భవన నిర్మాణ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు . కార్మికులకు పని లేక పోవడంతో కుటుంబాలు ఆర్థికంగా నలిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ఇంకా ఎన్నాళ్ళు మాకు ఈ బ్రతుకులని కంటతడి పెట్టారు. రామస్వామి కార్మికులను ఓదార్చి కూటమి ప్రభుత్వం మనల్ని మోసం చేసిందన్నారు . అధికారంలోకి వచ్చిన మూడు నెలలకే మీ సమస్యలను పరిష్కరిస్తామని ఓట్లు వేయించుకున్నారు 18 నెలలు గడిచిన భవన నిర్మాణ కార్మికులు సమస్యలు ఇంకా గుర్తుకు రాలేదా అని నిలదీశారు. కార్మికుల ఆవేశం కట్టలు తెంచుకొక ముందే భవన నిర్మాణ కార్మిక సమస్యలను పరిష్కరించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చల్లా వెంకటరమణ రెడపొంగు ప్రభుదాస్, బొర్రె శివ గౌరీ, శీను, టి వాసు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సేవలు ప్రశంసనీయం : కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ: ఏ ఒక్క మానసిక రోగీ నిరాశ్రయులుగా రోడ్లపై ఉండకూడదని అందరూ సురక్షితంగా ఆసుపత్రుల్లో లేదా షెల్టర్ హోమ్స్‌లో ఉండాలనే లక్ష్యంతో రెడ్‌క్రాస్‌సొసైటీ, మనోబంధు సంస్థలు చేస్తున్న కృషి ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్. రెడ్‌క్రాస్ సొసైటీ, మనోబంధు ఫౌండేషన్ ప్రతినిధులు, అధికారులతో కలిసి మానసిక ఆరోగ్య పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. మనోబంధు ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ భూపతిరాజు రామకృష్ణ రాజు, ట్రస్టీ డాక్టర్ రామసుబ్బారెడ్డి, జిల్లా రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ వెలగా జోషి, రెడ్‌క్రాస్ కార్యదర్శి చిట్టిబాబు, సభ్యులు కార్లపాటి శ్రీనివాసరావు, డాక్టర్ రమేష్, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ కోఆర్డినేటర్ అరవ రమేష్ పాల్గొన్నారు.

నేడు కంకిపాడు లో మెగా ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-కంకిపాడు : వెలగపూడి దుర్గాంబ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కంకిపాడు డాక్టర్ దీవి గోపాల చార్యులు ఆస్పత్రిలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వెలగపూడి దుర్గాంబ న్యాయ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వి పాండురంగ తెలిపారు. పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాల సౌజన్యంతో నిర్వహించే ఈ వైద్య శిబిరంలో 25 మంది నిపుణులైన వైద్యులు ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని తెలిపారు.

కార్తీక పౌర్ణమి దీపాల వెలుగులో దేవాలయాలు

విశాలాంధ్ర-కూచిపూడి : కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం దేవాలయాల్లో భక్తులతోకిటకిటలాడి సందడిగా మారాయి. దేవాలయాలలోని మారేడు చెట్టు, ఉసిరి చెట్టు, జమ్మి చెట్టు వద్ద కుటుంబ సభ్యులతో తరలివచ్చినమహిళలు 365 వత్తుల దీపాలనువెలిగించిప్రత్యేక పూజలు చేసుకున్నారు. దీనితోదేవాలయాలుదీపపు కాంతులతో విరాజిల్లాయి. రుద్రాభిషేకం, మరొకవైపు దేవాలయ పాలకమండలి పర్యవేక్షణలో గ్రామస్తుల(అగ్రహారీకులు) ఆధ్వర్యంలో మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో కార్తీక పౌర్ణమి ఉపవాస దీక్షలు నిర్వహించి ప్రదోష సమయాలలో దీపాలు వెలిగించి పూజలు చేసి, దీప దానాలు నిర్వహించి చంద్రోదయానంతరం ఉపవాస దీక్షలు విరమించారు.

యాజమాన్యపద్ధతులుతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర-కూచిపూడి : ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మొవ్వలో మినుము పంటల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులపై బాపట్ల వ్యవసాయ కళాశాల విదార్థినులు గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కేవికే సమన్వయ కర్తడాక్టర్. డి. సుధా రాణి మాట్లాడుతూ పంటల సాగులో అధిక మోతాదులో రసాయనాలు వినియోగిస్తున్నారని, సాగు ఖర్చు అధికంగా మారి నికర ఆదాయం తగ్గుతుందని, రసాయనేతర పద్ధతులు అవలంభించి అవశేష రహిత పంట ఉత్పత్తులు పొందాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు రేవతి, వెంకటలక్ష్మి, నవీన్, బాపట్ల వ్యవసాయ కళాశాల విదార్థినులు రైతులు పాల్గొన్నారు.

కమిషనర్ కి సన్మానం

విశాలాంధ్ర- పెడన: మోంథా తుఫాన్ సమయంలో మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన లింగం రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చేపట్టిన సహాయక చర్యలతో ప్రజలు ప్రశంసలు అందుకున్నారని పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి అన్నారు. గత నెల 31వ తేదీన ఉద్యోగ విరమణ చేసిపదవి విరమణ సందర్భంగా కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి కి సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో పట్టణంలోని తోటమూల ఫంక్షన్ హాల్ లో ఘన సన్మానం జరిగింది. చంద్రశేఖర్ రెడ్డి, మంజుల దంపతులను పూలమాలలు, దుశ్యాలు వాలు, నూతన వస్త్రాలు, జ్ఞాపకలతో ఘనంగా సత్కరించారు. మేనేజర్ మట్టా రాజా. సారథ్యంలో జరిగిన సభలో చైర్పర్సన్ మాట్లాడుతూ కమిషనర్ గా చంద్రశేఖర్ రెడ్డి హయాంలో పట్టణంలో పారిశుధ్య పరిస్థితి గణనీయంగా పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కూనపురెడ్డి అనిల్ కుమార్, మచిలీపట్నం నగర కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ మన్యం గోపాల్ రావు, గుడివాడ కమిషనర్ మనోహర్, ఉయ్యూరు కమిషనర్ జయరామారావు, విశ్రాంత కమిషనర్ వెంకటేశ్వర రావు, ముడా ఏపీఓ బళ్ళ. సృజన కుమారి, ఇన్చార్జ్ కమిషనర్ కాగిత సీతారామాంజనేయులు, కౌన్సిలర్లు, కటకం ప్రసాద్, గరికి ముక్కు చంద్రబాబు, బాబూలాల్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో బీసీలకు ఆదరణ 3.0 : మంత్రి ఎస్.సవిత

విశాలాంధ్ర -విజయవాడ: బీసీలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఆదరణ 3.0 ద్వారా ఆధునిక పనిముట్లు అందిస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత అన్నారు. గొల్లపూడిలోని బీసీ సంక్షేమ భవన్ లో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ ఆధ్వర్యంలో బుధవారం బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, కుల సంఘాలు, డైరెక్టర్లతో ఆదరణ 3.0 పథకం అమలుపై మూడు రోజుల వర్క్ షాప్ ముగింపు కార్యక్రమానికి మంత్రి ఎస్. సవిత హాజరయ్యారు. క్షేత్రస్థాయి నుంచి యూనిట్ల ఏర్పాటుల్లో ఆధునిక పరికరాల అందజేసే అంశంపై వివరాలు సేకరించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్. సత్యనారాయణ, ఆయా బీసీ కులాల కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, తదితరలు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలించిన డీసీ పోతురాజు

విశాలాంధ్ర-పెదపారుపూడి : కృష్ణా జిల్లా డిప్యూటీ కలెక్టర్ సివిల్ సప్లయిస్ (విజిలెన్స్), ఇన్చార్జి హౌసింగ్ పీడీ ఎస్ పోతురాజు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో పట్టాదారు పాసుపుస్తకాలు కొరకు దరఖాస్తు చేసుకున్న రైతుల అర్జీలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నాలుగు మండలాలలో ప్రజా సమస్యల పరిష్కార అర్జీలను, రైతులు దరఖాస్తు చేసుకున్న పట్టాదారు పాసుపుస్తకాల అర్జీలను పరిశీలించి సంబంధిత ఆర్జీ దారులతో ఫోన్లో మాట్లాడి ఏవైనా సమస్యలు ఉన్నాయని తెలుసుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి శ్రీను నాయక్, డిప్యూటీ తహశీల్దార్ ఏసు పాదం, ఆర్ఐ బి శ్రీనివాసరావు, వీఆర్వోలు రాజాబాబు, పణి కుమార్, దానియేల్, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్స్ గేమ్స్ బాలిక టోర్నిలో జడ్‌పిహెచ్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి స్కూల్స్ గేమ్స్ టోర్నమెంట్‌లో ఎన్‌టిఆర్ జిల్లాలలోని కొండపల్లి మండలంలోని జడ్‌పిహెచ్ బాలికాలు స్కూల్ విద్యార్థులు వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చి మొదటి,రెండవ, మూడవ బహుమతుల సాధించినట్లు హెచ్‌ఎం బి.హేమలత, పిఇటి ఎస్‌కె రిజ్వానాలు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జిల్లాలోని ఇబ్రహీం పట్టణం సమీపంలోని కొండపల్లి మండలంలోని బాలికల జిల్లా పరిషత్ స్కూల్ విద్యార్థులు ఎన్.కీర్తి, ఐ.హరణీ, రేషమ్మ, ఎల్.కీర్తన, పి.వెంకటదుర్గలు వివిధ పోటిలలో విజయం సాధించినట్లు తెలిపారు.

మోపిదేవి దేవస్థానం ఆధ్యర్యంలో భోజనం పింపిణీ

విశాలాంధ్ర-మోపిదేవి : కార్తీక పౌర్ణమి సందర్భంగా మచిలీపట్నం మంగినపూడి బీచ్ నందు సముద్ర స్నానానికి విచ్చేయు భక్తులకు మోపిదేవి శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం తరుపున ఉచిత పులిహోర పంపిణీ కార్యక్రమం బుధవారం తెల్లవారుజామున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎక్సైజ్, గనులు మరియు భూగర్భ శాస్త్ర శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది. సుమారు 30 వేల మందికి పైగా భక్తులకు పులిహోర పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది కంప్యూటర్ నాగరాజు, కామిశెట్టి రమేష్ బాబు, రాజు కళ్యాణ్ పాల్గొన్నారు.

శీతల యంత్రానికి 'గంట' వితరణ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలం కూచిపూడి అగ్రహారంలో నెలకొల్పిన శీతల యంత్రం (బొడ్డు రాయి) అనే గ్రామ దేవత మందిరం వద్ద భక్తులు పూజ చేసేటప్పుడు వినియోగించేందుకు సుమారు అరకిలో లోపు ఇత్తడిగంటను గ్రామానికి చెందిన భాగవతుల సీతారామారావు-ఇందిర దంపతులు (హైదరాబాద్) బుధవారం బహూకరించారు. దానిని శీతల యంత్రం నిర్వాహకులు పసుమర్తినారాయణమూర్తికి అందజేయగాపూజ చేసిశీతలయంత్రంద్వారంవద్ద ఏర్పాటు చేశారు.

పాఠశాల మూసివేతపై కోల్డ్ వార్

విశాలాంధ్ర- యద్దపాడు: మండల కేంద్రమైన యద్దపాడు లోని లూథరన్ ఉన్నత పాఠశాల వివాదంలో కోల్డ్ వార్ నడుస్తోంది. విద్యా శాఖాధికారులకు బుధవారం చుక్కెదురైంది. జిల్లా ఉప విద్యా శాఖ అధికారి సుభాని , మండల విద్యాశాఖ అధికారి ఎం.వి. నాగరత్నం యద్దపాడు లూ థరన్ ఉన్నత పాఠశాల వద్దకు బుధవారం వచ్చి పాఠశాలలోని ఉపాధ్యా యుల రిలీవింగ్ ఉత్తర్వును పాఠశాల హెచ్ ఎం పద్మలతకు ఇవ్వటానికి ప్రయత్నించారు. తమ పాఠశాల మూసివేతను నిలిపివేస్తూ కోర్టు తీర్పు ఇచ్చిందని, ఆ ఉత్తర్వులు రావడానికి సమయం పడుతుందని, అప్పటివరకు రిలీవింగ్ ఉత్తర్వులు తీసుకోమని హెచ్ ఎం నిరాకరించారు. సదరు ఉత్తర్వులను పాఠశాల నోటీసు బోర్డు పై అంటించి ఫోటో తీసి సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలియచేసారు.

ప్రజా సమస్యలపై రోశయ్య పోరాటం

విశాలాంధ్ర - దాచేపల్లి : ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన యోధుడు పత్తిపాటి రోశయ్య అని సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి అన్నారు. పత్తిపాటి ఎనిమిదో వర్ధంతిని బుధవారం నారాయణ పురంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో తొలుత ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఐ మండల శాఖ కార్యదర్శి కొమెర వెంకట్రావు మాట్లాడుతూ పేదలకు ఇంటి నివేశన స్థలాలు ఇప్పించడంలో రోశయ్య ఎంతో కృషి చేసినట్లు పేర్కొన్నారు. పార్టీ తో పాటు వ్యవసాయ కార్మిక సంఘంలోను పలు పదవులు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు తెలనాకుల సత్యనారాయణ, పత్తిపాటి వెంకట నాగరాజు, లంకా శాంతి, తమ్మిశెట్టి శ్రీరాములు, మురికిపూడి సర్వయ్య, ఆనంద్ కుమార్, రామయ్య, రాజశేఖర్, సుభాని, నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర - వినుకొండ : పరమశివుడు కొలువైనటువంటి అరుణాచలం క్షేత్రం నందు పల్నాడు జిల్లా వాసుల ఆధ్వర్యంలో బుధవారం కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. అరుణాచలేశ్వర అన్నదాన సేవా సమాజం ఆధ్వర్యంలో ప్రతినెలా పౌర్ణమి రోజున గిరి ప్రదక్షిణ చేసే భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అన్నదాన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పారెళ్ళ మల్లికార్జున్ రావు, ఆరేపల్లి ఏడుకొండలు మాట్లాడుతూ కార్తీక మాసం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని అన్నదాన సేవా సమాజం ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు అరుణాచల క్షేత్రం నందు వేడుకలు నిర్వహించామన్నారు. 100 మంది భక్తులు అరుణాచాలంకు తరలివెళ్లారు. వారితో పాటు అన్నం నాగసత్య నారా యణ, బొమ్మిన కోటేశ్వరరావు, కమిటీ సభ్యులు ఆరేపల్లి వీరాంజనేయులు, లాయర్ శంకర్రావు, వీరంజనేయులు,ఆరేపల్లి కృష్ణ, బాలకృష్ణ, వెంకటేష్ పాల్గొన్నారు.

భక్తులతో కిక్కిరిసిన కోటప్పకొండ త్రికోటేశ్వరాలయం

విశాలాంధ్ర - నరసరావుపేట : కార్తీక పౌర్ణమి సందర్భంగా నరసరావుపేట పట్టణంతోపాటు, కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజాభిషేకం నిర్వహించారు. నరసరావుపేట మండలం లింగంగుంట కాలనీలో శివాలయం వద్ద కాలువలో జ్యోతులు వదులుతూ భక్తులు శివుని పూజించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు భక్తులను పలకరించి, శివుని దర్శనం చేసుకున్నారు. స్థానిక గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

సమాజ హితులకు సత్కారం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దశాబ్దాల కాలంగా సమాజంలో ఆరోగ్య, ఆర్థిక ఆధ్యాత్మిక రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న సమాజ హితులను కౌండిన్య ఐఏఎస్ అకాడమీ ఘనంగా సత్కరించింది. ఈ మేరకు బుధవారం గుంటూరు సమీపంలోని వెనిగండ్ల గ్రామం నందు కౌండిన్య ఐఏఎస్ అకాడమీ ప్రాంగణంలో జరిగిన సభకు కౌండిన్య ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకులు డాక్టర్ ఇ.వి నారాయణ అధ్యక్షత వహించారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా డాక్టర్ ఇ.వి.నారాయణ నేతృత్వంలో కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ 2.50 కోట్ల స్కాలర్ షిప్ లను ప్రతిభ గల పేద విద్యార్థులకు అందించడం హర్షణీయమన్నారు. టిజెపిఎస్ కళాశాల విశ్రాంత ఆచార్యులు డాక్టర్ వి.సింగారావు, డాక్టర్ పోతురాజు శ్రీనివాసులు, జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ధనుంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టెంపుల్ టూరిజం హబ్‌గా రాష్ట్రం

ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంతో పాటు, ఏపీని టెంపుల్ టూరిజానికి హబ్ గా మార్చాలన్నదే సీఎం చంద్రబాబు ప్రధానోద్దేశమని మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. చిలకలూరిపేట మండలం బొప్పూడి ప్రసన్నాంజనేయస్వామి ఆలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, తొలుత స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సభ్యులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తిరుమల సహా పలు ప్రధాన ఆలయాలను కలుపుతూ ఆధ్యాత్మిక, పర్యాటక అను భూతికి ప్రాధాన్య మిస్తూ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని ప్రత్తిపాటి తెలిపారు. ఆలయ ఛైర్మన్ సహా ధర్మకర్తల మండలి నియామకంలో కూటమిపార్టీలకు సమప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. ఛైర్మన్ గా గుంటు కోటేశ్వరరావు, ధర్మకర్తలుగా పరుచూరి వెంకటేశ్వర్లు, అనిల్ , మర్రి శ్రీనివాసరావు, మద్దిరాల వెంకటేశ్వర్లు, కావూరి ముత్యాలమ్మ, రొంపిచర్ల జ్యోతి, కుంభా అనూష, కంభం పల్లి వెంకట సుకన్య, మురికిపూడి సంతోష్, తదితరులను నియమించడం జరిగిందని ప్రత్తిపాటి చెప్పారు. అంతరం వారిని సన్మానించి, అభినంద నలు తెలిపారు. ప్రమాణ స్వీకారోత్సవంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా టీడీపీ

విశాలాంధ్ర - వినుకొండ : టిడిపి కార్యకర్తల కుటుంబాలకు భరోసా ఇచ్చే కార్యక్రమాన్ని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు బీమా సౌకర్యాన్ని కల్పించడం హర్షనీయమని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. బొల్లాపల్లి మండలం మూగచింతల పాలెం గ్రామానికి చెందిన పాలడుగు నాగేశ్వరరావు ప్రమాదవశాత్తు మరణించగా టిడిపి పార్టీ భీమా ద్వారా అందించిన 5 లక్షల రూపాయలు చెక్కును చీఫ్ విప్ జీవి ఆంజనేయులు మృతుని కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలడుగు నాగేశ్వరరావు పార్టీకి, ప్రజలకు ఎనలేని సేవలు అందించారని, కష్టకాలంలో పార్టీకి వెన్నంటే అండగా నిలిచారని అటువంటి కార్యకర్త నాగేశ్వరరావు మరణం పార్టీకి తీరని లోటని అని అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా ప్రమాద భీమా చేయటం వలన ఈరోజు ఆ కుటుంబాన్ని ఆదుకుందన్నారు. పార్టీ సభ్యత్వం నమోదు చేసుకున్న కార్యకర్తలకు పార్టీ అండగా నిలుస్తుందని అన్నారు. కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వజ్రగిరి జెస్టిస్‌కు ఖండపల్లి శేషగిరిరావు స్మృతి పురస్కారం

విశాలాంధ్ర - వినుకొండ : ఆంధ్రప్రదేశ్ ఆర్ట్ అసోసియేషన్ గిల్డ్ ఆధ్వర్యంలో విజయవాడ బాలోత్సవ భవన్‌లో ఈ నెల 3వ తేదీన జరిగిన మన సంస్కృతి చిత్రకళా ప్రదర్శన మరియు స్మృతి పురస్కారాల్లో భాగంగా జెస్టిస్ ఖండవల్లి శేషగిరిరావు స్మృతి పురస్కారం అందుకున్నారు. తాను గీసిన " నాట్యమయూరి " చిత్రానికి ప్రత్యేక పురస్కారాన్ని మాజీ మంత్రి,ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఆర్ట్ గిల్డ్ అధ్యక్షులు శ్రీ బి.ఎ.రెడ్డి, రాష్ట్ర సంస్కృత, తెలుగు అకాడమీ అధ్యక్షులు శరత్చంద్ర , రాష్ట్ర క్రియేటివిటీ ఆర్ట్ అకాడమీ అధ్యక్షురాలు పొడపాటి తేజస్విని, సుభాష్ బాబు, డ్రీమ్ రమేష్ తదితరుల చేతుల మీదుగా అందుకున్నారు. కళాకారునిగా వినుకొండ కు ఎంతో ఖ్యాతిని తీసుకుని వస్తున్న వజ్రగిరి జెస్టిన్ ను వినుకొండ కు చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు, కవులు రచయితలు, కళాకారులు, టీచర్స్, పాస్టర్స్, వివిధ కళా సంఘాల నాయకులు అభినందించారు. మరెన్నో అవార్డులు అందుకోవాలని అభిలాష వ్యక్తం చేశారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - నరసరావుపేట: పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఏసిబి అడిషనల్ ఎస్పీ మహేంద్ర మాతే ఆధ్వర్యంలో అధికారులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తలుపులు మూసివేసి దస్త్రాలను తనిఖీ చేస్తున్నారు.కాగా నరసరావుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై గత కొన్నేళ్ళ గా పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు ఉన్నాయి. దస్తావేజు రైటర్లకు, రిజిస్ట్రార్లకు మధ్య పెద్ద ఎత్తున లావాదేవీలు నడుస్తున్నట్లు ఆరోపణలు వెలువత్తాయి. ఏసీబీ అధికారుల తనిఖీల నేపథ్యంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం పరిసరాల్లో ఉన్న డాక్యుమెంట్ రైటర్ల కార్యాలయాలు మొత్తం మూసి వేశారు.

వృద్ధులు, దివ్యాంగులకు పండ్ల పంపిణీ

విశాలాంధ్ర - దాచేపల్లి : హైదరాబాద్ లోని ఫిజియోథెరపీ డాక్టర్ షేక్ సయ్యద్ అన్వర్, దాచేపల్లికి చెందిన షేక్ మోతీతో జరిగిన వివాహ మహోత్సవం సందర్భంగా బుధవారం పలు చోట్ల వృద్ధులు, దివ్యాంగులకు పండ్లను షేక్ మక్తుంపావలీ పంపిణీ చేశారు. షేక్ రషీద్, షేక్ ఖలీదాబేగం, షేక్ మహబూబీ, షేక్ జానీబేగం, షేక్ ఆరాఫత్, షేక్ సైదావలీ, ఆరీఫా తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడివరం,పిట్టంబండల్లో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ మండలం లోని ఉమ్మడివరం పిట్టంబండ గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి జీ వరలక్ష్మి మాట్లాడుతూ వరి వేసిన రైతులు అగ్గి తెగులు ఆశించకుండా ఎకరానికి ట్రైసైక్లోజోల్ 250 గ్రాములు పిసికారీ చేయాలని, అగ్గి తెగులు ఆశించిన పొలానికి 120 గ్రాములు ట్రై సైక్లోజోల్ట బావిస్టిన్ , 250 గ్రాములు పిచికారి చేయాలని, తద్వారా మాను కాయ తెగులు కూడా ఆశించకుండా పైరును కాపాడుకోవచ్చని అన్నారు.ఏ ఈ ఓ ఆరిఫ్, సచివాలయ సిబ్బంది దుర్గ వరప్రసాద్ నాయక్ పాల్గొన్నారు.

ఉచిత త్రీ వీలర్‌కు దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర - వినుకొండ : అర్హులైన దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం ఉచితంగా త్రీ వీలర్ మోటార్ సైకిల్ లను అందజేస్తుందని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు కోరారు. www.apdas-cac.ap.gov.in వెబ్సైట్లో ఈనెల 25 లోపు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకా శాన్ని నియోజకవర్గ అర్హులైన దివ్యాంగుల అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పత్తి రైతులతో పల్నాడు జాయింట్ కలెక్టర్ ముఖాముఖి

విశాలాంధ్ర- పెదకూరపాడు: పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే పత్తి పొలాలను పరిశీలించారు. అచ్చంపేట మండలం పరిధిలోని, కోగంటి వారి పాలెం వివిధ గ్రామాలలో పత్తి రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ నష్టపోయిన రైతులకి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందిస్తామని. రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోగంటి పాలెం వారి పత్తి రైతులు, సత్తెనపల్లి ఆర్డీవో రమా కాంత రెడ్డి ఉన్నారు.

ప్రాణ రక్షణ నైపుణ్యాలపై అవగాహన

విశాలాంధ్ర - మంగళగిరి : రత్నాల చెరువులో నిర్మల ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో జరు గుతున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం బుధవారం 5వ రోజు ప్రాణ రక్షణ నైపుణ్యాలు ఫస్ట్ ఎయిడ్ - సీపీఆర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన అతి థిగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ ఎస్కే జాని రసూల్ పాల్గొని విద్యార్థులకు హార్ట్ అటాక్, చోకింగ్, గాయాలు, రక్తస్రావం వంటి పరిస్థితుల్లో ప్రథమ చికిత్స, సీపీఆర్ విధానాలపై ప్రదర్శన ఇచ్చారు. కళాశాల యాజీ విభాగం హెచ్ఓడీ డాక్టర్ ఎం.సుధీర్ మాట్లాడుతూ ప్రథమ చికిత్స జ్ఞానం ప్రతిఒక్కరికీ అవసరమన్నారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రేఖా నరేష్ బాబు సమన్వయం చేశారు. మధ్యాహ్నం ఎంటీఎంసీ హైస్కూల్, ఎంఎల్ఏ స్కూల్ విద్యార్థులకు, గ్రామ ప్రజలకు, వలంటీర్లు పోస్టర్లు, ప్రశ్నోత్తరాల రూపంలో అవగాహన కల్పించారు. కళాశాల కార్యదర్శి రేవ్. సిస్టర్ జి.నిర్మల జ్యోతి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పాముల రెడ్డి ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలను అభినందించారు. ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ ఎం.దీప్తి నాన్సీ, స్టూడెంట్ కోఆర్డినేటర్లు కె.కీర్తి, టి.చందికా, టి.సాయి మనోగ్న, కె.కరుణాకర్, బి.ప్రభు తేజ, కె.శ్రీయ, బి.భార్గవి, ఎ.దివ్య ఆంజని, బి.రత్నకుమార్ నాయక్, బి.సంజన, సీహెచ్ కార్తికేయ శ్రీరామ్ తదితర వలంటీర్లు పాల్గొని తమ సేవలను అందించారు.

మొంథా తుఫాన్ బాధితులకు హరే కృష్ణ మూవ్‌మెంట్ సహాయం

విశాలాంధ్ర-మంగళగిరి : ఇటీవల రాష్ట్రాన్ని ప్రభావితం చేసిన మొంథా తుఫాన్ నేపథ్యంలో తుఫాన్ బాధిత కుటుంబాలకు హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో సహాయక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సంస్థ రూ.5 లక్షల విలువైన నిత్యావసర వస్తువులను ఎన్టీఆర్ జిల్లా తొట్లవల్లూరు మండలంలోని రొయ్యూరు గ్రామం, పరిసర లంక గ్రామాల తుఫాన్ ప్రభావిత కుటుంబాలకు పంపిణీ చేసింది. ప్రతి సహాయక బాక్సులో ఇద్దరు వ్యక్తులు 15 రోజుల పాటు విని యోగించుకోగల నిత్యావసర సరుకులు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వంశీ ధర దాస్ మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావిత కుటుం బాలకు సహాయం అందించేందుకు ముందుకు వచ్చిన దాతలకు మనఃపూర్వక ధన్యవాదాలు తెలిపారు. విపత్తు సంభవించిన ప్రతి సమయంలో మానవ సేవలో ముందుండే సంస్థగా హరే కృష్ణ మూవ్‌మెంట్ కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు విలాస దాస్, పబ్లిక్ రిలేషన్స్ ఇంచార్జ్ రఘునందన్ దాస్ పాల్గొని పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్, ఆంధ్రప్రదేశ్ సంస్థ మానవతా సేవా కార్యక్రమాల పట్ల తన అంకితభావాన్ని మరోసారి చాటిచెప్పింది.

అలంకారప్రాయంగా వెల్‌నెస్, ఈ-హెల్త్, అంగన్‌వాడీ కేంద్రాలు

విశాలాంధ్ర - తుళ్లూరు : రాజధాని అమరావతి పరిధిలోని పలు గ్రామాల్లో నిర్మించిన ఈ-హెల్త్, వెల్నెస్, అంగన్‌వాడీ కేంద్రాలు ప్రజల ఉపయోగానికి అందక అలంకారప్రాయంగా మారి పోయాయి. వ్యాధులు రాకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం, ఆరోగ్య అవగాహన కల్పించడం, అవసరమైతే వైద్యం అందించడం ఇవే ఈ కేంద్రాల ప్రధాన లక్ష్యాలు. అయితే కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించినా, ఇప్పటికీ ప్రారం భం కాని పరిస్థితి కొనసాగుతోంది. రాయపూడి, తుళ్లూరు, దొండపాడు, బోరుపాలెం గ్రామాల్లో ఈ కేంద్రాల నిర్మాణానికి కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. రాయపూడిలోనే రూ.148.12 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ-హెల్త్, వెల్నెస్ కేంద్రాన్ని గత ప్రభుత్వ కాలంలో అప్పటి ప్రత్యేక కార్యదర్శి శ్రీలక్ష్మీ పరిశీలించారు. త్వరలో ప్రారంభిస్తారని ప్రజలు ఆశించినా, ప్రభుత్వాలు మారినా ఈ సెంటర్ తెరవకపోలేదు. ఫలితంగా దాతలు ఇచ్చిన అంబులెన్స్ కూడా నిరుపయోగంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. ప్రజల అభిప్రాయం ప్రకారం, ఈ కేంద్రం ప్రారంభమైతే రాయపూడి పరిసర

గ్రామాలైన అబ్బరాజుపాలెం, ఉద్దండరాయుని పాలెం, లింగాయపాలెం వంటి గ్రామాలకు మంచి వైద్యసౌకర్యం లభించేది. కానీ నిర్లక్ష్యం కారణంగా ప్రజాధనం వృథా అవుతోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

తుళ్లూరులో ప్రారంభం కాని ఈ-హెల్త్ కేంద్రం: తుళ్లూరులో సామాజిక ఆరోగ్య కేంద్రం పక్కనే రూ.1,13,48,000 ఈ-హెల్త్, వెల్నెస్ కేంద్రం నిర్మించినా, ఇప్పటికీ ప్రారంభం కాలేదు. నిరుపయోగంగా ఉండటం వల్ల భవనం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పక్కనే ఉన్న 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం రూ.4 కోట్లతో నిర్మించినా, వైద్యులు, సిబ్బంది నియామకం చేపట్టక పోవడంతో సేవలు సరిగా అందడం లేదు. పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్థకు చేరడంతో తొలగించగా, అందులోని సిబ్బంది కొత్త సామాజిక కేంద్రంలో తాత్కాలికంగా సేవలు అందిస్తున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా అదే పరిస్థితి: రాయపూడి, తుళ్లూరు, బోరుపాలెం, మంద్రిపాడు వంటి గ్రామాల్లో కొత్త అంగన్‌వాడీ కేంద్రాల భవనాలు నిర్మాణం పూర్తయినా ఇప్పటికీ ప్రారంభం కాలేదు. ఫలితంగా చిన్నారుల సేవలు, గర్భిణీ స్త్రీల పోషకాహార పంపిణీ కార్యక్రమాలు ఇప్పటికీ అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. కొత్త భవనాలు ఖాళీగా ఉండగా, పాత అద్దె భవనాల్లో పిల్లలు ఇరుకుగా చదువుతున్నారు. ప్రజలు ప్రభుత్వం, సీఆర్డీఏ అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని ఈ-హెల్త్, వెల్నెస్ కేంద్రాలను ప్రారంభించడంతో పాటు తుళ్లూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది నియామకానికి ముందడుగు వేయాలని కోరుతున్నారు.

ఎమ్మెల్యే యరపతినేని గురజాల పర్యటన

విశాలాంధ్ర - గురజాల : కార్తీక మాసం పురస్కరించుకొని బుధవారం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు గురజాలలో పర్యటించారు. మండల పరిధి దైద గ్రామం కృష్ణా నది తీరంలో కొలువై ఉన్న శ్రీ అమరలింగేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు. బిలంలో కొలువై ఉన్న అమరేశ్వ రుడికి పూజలు నిర్వహించారు. మండల పరిధి పులి పాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఎమ్మెల్యే యరపతినేని ప్రారం భించారు. స్థానిక పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ లో టిడిపి పార్టీ నాయకులు, కార్య కర్తలతో సమీక్షించారు. ఈ సంద ర్భంగా మండల పరిధి గోగుల పాడు గ్రామంలో ఇటీవల మృతి చెందిన టిడిపి క్రియాశీలక సభ్యుడు కుటుంబానికి ఇన్సూరెన్స్ కింద మంజూరైన 5 లక్షల రూపా యల చెక్కును కుటుంబ సభ్యులకు అందించారు. అనంతరం గురజాల బార్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో నూతన కోర్టు భవనాల నిర్మాణం కోసం స్థల పరిశీలనను న్యాయ వాదులతో కలిసి ఎమ్మెల్యే యరపతినేని పరిశీలించారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యరపతినేనిను సత్కరించారు. ఆయా కార్యక్రమాలలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు చైర్మన్ పీ. కాంతారావు, టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు జే. లక్ష్మీనారాయణ, దేవస్థానం చైర్మన్ వెంపటి సాంబశివరావు, పార్టీ నాయకులు, ఈవో పూర్ణచంద్రరావు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కే. శ్రీనివాసరావు, ఏ పీపీ కే. సూర్య రాజు, న్యాయవాదులు పాల్గొన్నారు.

విక్టోరియస్ మోడల్ కారు లాంచింగ్

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి ఎన్నారై వద్ద జయలక్ష్మి మారుతి షోరూంలో బుధవారం మారుతీ కంపెనీ నూతనంగా విక్టోరియస్ మోడల్ కారును మార్కెట్లోకి విడుదల చేసింది. ముఖ్యఅతిథిగా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వేమూరి బాలకృష్ణ హాజరై కారును మార్కెట్లోకి విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. మారుతి కంపెనీ నుంచి విక్టోరియస్ మోడల్ కారు లాంచ్ చేశారన్నారు. కారు ఫీచర్స్ టెక్నికల్‌గా అడ్వాన్స్ స్టేజిలో ఉన్నాయన్నారు. జాతీయ రహదారిపై వెళ్లేటప్పుడు లైన్ మారిన, అకస్మాత్తుగా మరొక వాహనం వచ్చిన డ్రైవర్‌కు హెచ్చరికను చూపిస్తుందన్నారు. ఆటో మేటిక్‌గా బ్రేక్ అప్లై చేసే విధంగా మంచి ఫీచర్లు ఉన్నాయన్నారు. విక్టోరియస్ మోడల్ సక్సెస్ అవుతుం దని భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డీబీ ఫైనాన్స్ ఏరియా మేనేజర్ కె.సుధీర్ కుమార్, షోరూం మేనేజర్ ప్రతాపనేని శరత్, వర్క్ షాప్ మేనేజర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వైద్యం... ప్రజల హక్కు

విశాలాంధ్ర - తాడేపల్లి : వైసీపీ అధ్యక్షులు జగన్‌మోహన్ రెడ్డి పిలుపుమేరకు మంగళగిరి నియోజకవర్గం సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి ఆదేశాల మేరకు తాడేపల్లి పట్టణ అధ్యక్షులు, పొన్నూరు నియోజకవర్గ పరిశీలకులు బుర్రముక్కు వేణుగోపాలస్వామి రెడ్డి సూచనలు మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ప్రజా ఉద్యమంలో భాగంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం తాడేపల్లి బైపాస్ సీఎస్ఆర్ రోడ్, సీసాల కంపెనీ వద్ద గల 2వ వార్డులో బుధవారం నిర్వహించారు. వార్డ్ అధ్యక్షులు చాగంటి బాపిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేస్తూ మద్దతు తెలియజేసిన వార్డులోని ప్రజలకు, నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జక్కిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, జక్కిరెడ్డి లింగారెడ్డి, అమ్మిరెడ్డి యోగిరెడ్డి, తాటిపత్రి కోటిరెడ్డి, పేరం హరినాథ్ రెడ్డి, వేముల శివయ్య, జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గర వెంకటేష్, గోవింద రెడ్డి, నాగలక్ష్మి, దాట్ల వెంకటేశ్వర్ రెడ్డి, సాతులూరి కోటేశ్వరరావు, మున్నంగి చంచిరెడ్డి, జక్కిరెడ్డి కోటిరెడ్డి, వేముల నాగేశ్వరరావు, మారెల రమణరెడ్డి, రెడ్డిబత్తుల విరారెడ్డి, కొండపరెడ్డి కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

muthoot HOUSING FINANCE

రిజిస్టర్డ్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, సిఐఎన్ నం : యు65922కెఎల్2010పిఎల్‌సి025624 కార్పొరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణి క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728517, Email Id: authorised.officer@muthoot.com

అనుబంధం-4 [(నిబంధన 8(1)] స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు- 2002 యొక్క నిబంధన 3 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృతఅధికారిగా దిగువ సంతకందారు, ఈ కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు)లకు డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజుల గడువు పూర్తయిన తర్వాత కూడా రుణగ్రహీత(లు) / హామీదారు(లు) బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పేర్కొన్న నిబంధనల యొక్క నిబంధన 8 తో చదివే చట్టం లోని సెక్షన్ 13 (4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, కింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నట్లు** రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది.

వ. నం.	ఎల్ఏఎన్/రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి పడిన మొత్తం (రూ.లలో) భవిష్యత్తు వడ్డీ వర్తించును	స్వాధీనత తేదీ
1.	లోన్ ఎక్కౌంట్ నెం. **MHFLREFGUN000005004767** **1.ఎ.వి. మురళీకృష్ణ అలియాస్ ఆరేటి వంకట మురళీ కృష్ణ, 2. ఆరేటి శివ కుమార్, 3. ఆరేటి విజయలక్ష్మి, 4. వల్లూరు లావణ్య అలియాస్ వల్లూరు లావణ్య, 5. కొల్లూరు నాగలక్ష్మి**	03-జులై 2025	**02-జులై-2025 నాటికి రూ.14,58,942.40/-**	**04-నవంబరు -2025**

హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: డి.నెం.2-57, అసెస్‌మెంట్ నెం.219, డివిజన్ నెం.308-5, అనంతవరం గ్రామం &గ్రామ పంచాయతీ, కొల్లూరు మండలం, గుంటూరు జిల్లా, కొల్లూరు ఎస్ఆర్ఓ, ఆంధ్రప్రదేశ్ నందు 1644 చదరపు అడుగుల విస్తీర్ణంలో గ్రౌండ్ మరియు మొదటి అంతస్తుగా నిర్మించిన ఆర్‌సీసీ పైకప్పు నివాసిత భవనంతో పాటు 145.2 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఆ ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు : గుట్టపూసల యోగేశ్వరరావు 4 చదరపు గజాల స్థలం, పడమర: ఛత్రగడ్డ రాఘవయ్య స్థలం, ఉత్తరం : గుట్టపూసల యోగేశ్వరరావు స్థలం, దక్షిణం: దావులూరి పిచ్చయ్య స్థలం.

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనా పైన వివరించినట్లుగా డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై భవిష్యత్తు వడ్డీకి గాను **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** చార్జికి లోబడి ఉండునని ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది.

ప్రదేశం: గుంటూరు, తేదీ: 06 నవంబరు 2025 **సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున**

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, బండారుపల్లి గ్రామం, డోరు నెం.1-99/4రు కాపురస్తులు నిమ్మగడ్డ కోటేశ్వరరావు గారి కుమారుడు నిమ్మగడ్డ అభినయ్ (సెల్: 9618722587) అను నేను తెలియజేయునది - నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం. **V1959724** (జారీ చేసిన తేదీ: 22-07-2021 మరియు గడువు ముగియు తేదీ: 21-07-2031) ఒరిజినల్‌ను ది.31-10-2025న బండారుపల్లి నుండి తాడికొండకు జిరాక్సు నిమిత్తం టూవీలర్‌పై వెళ్లుచుండగా మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

'విజ్ఞాన్స్' వీసీగా పావులూరి సుబ్బారావు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటికి కొత్త చాన్స్‌లర్‌గా ప్రముఖ శాస్త్రవేత్త, అంతరిక్ష రంగంలో విశిష్ట సేవలందించిన డాక్టర్ పావులూరి సుబ్బారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ స్పేస్ అకాడమీ అధ్యక్షుడు, ఉత్తరప్రదేశ్ ఎకనామిక్ కౌన్సిల్ సభ్యుడు వంటి పలు కీలక హోదాలలో ఉన్నారు. డాక్టర్ సుబ్బారావు ఆంధ్రప్రదేశ్‌లోని గోవాడ గ్రామానికి చెందినవారు. సంప్రదాయ రైతు కుటుంబంలో జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, కృషి, విద్యాపట్ల ఆసక్తితో ఎదిగి, ఉన్నత విద్య అనంతరం ఇస్రోలో 15 సంవత్సరాలు శాస్త్రవేత్తగా సేవలందించారు. ఆయన జీవితం స్వామి వివేకానంద బోధనలతో ప్రభావితమై దేశభక్తి, అంకితభావం, సాహసం వంటి విలువలను ప్రతిబింబిస్తోంది. 1993లో ఆయన స్థాపించిన అనంత్ టెక్నాలజీస్ లిమిటెడ్ సంస్థ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో)కు కీలక భాగస్వామిగా, దేశీయంగా అనేక అంతరిక్ష వ్యవస్థలను రూపొందిస్తోంది. ఇప్పటివరకు 107 ఉపగ్రహాలు, 87 లాంచ్ వాహనాల తయారీ, సమీకరణ, పరీక్షలలో భాగస్వామ్యమైంది. చంద్రయాన్, ఆదిత్య, ఎస్‌పీఏడీఈఎక్స్ వంటి మిషన్ల విజయాలలో కీలక పాత్ర పోషించింది. ఈ సంస్థ రూపొందించిన ప్రతి వ్యవస్థ 100 శాతం విజయవంతం కావడం, సంస్థ నాణ్యత ప్రమాణాలకు నిదర్శనం. ప్రస్తుతం భారత సరిహద్దు భద్రత కోసం ఉపగ్రహ ఆధారిత ఇంటెలిజెన్స్, సర్వైలెన్స్ వ్యవస్థలు అభివృద్ధి చేస్తున్నారు. ఉపగ్రహ దృశ్యాల ఆధారంగా పట్టణ ప్రణాళిక, ప్రకృతి విపత్తుల నిర్వహణ, వనరుల ప్రణాళిక, పైపులైన్ డిజైన్ వంటి సామాజిక సేవా ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. అంతేకాకుండా దేశంలోని దూరప్రాంతాలకు ఇంటర్నెట్ కనెక్టివిటీ అందించేందుకు కూడా కృషి చేస్తున్నారు. విద్యా సేవా దృక్పథంతో ఏకల్ గ్లోబల్ ట్రస్టీగా, ఏకల్ అభియాన్ సౌత్ ఇండియా మెంటర్‌గా, గిరిజనులు, ఆదివాసీలకు ప్రాథమిక విద్య అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. భారత ప్రభుత్వం నుంచి భాస్కర అవార్డు సహా అనేక జాతీయ పురస్కారాలు అందుకున్నారు. 2023లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసి గౌరవించింది. చాన్స్‌లర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం డాక్టర్ పావులూరి సుబ్బారావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలు కేవలం విద్యాపరమైనవిగా మాత్రమే కాక, పరిశ్రమాత్మక దృక్పథం కలిగినవిగా కూడా ఉండాలన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, మాజీ డీజీపీ, విజ్ఞాన్స్ వర్సిటీ అడ్వైజర్ డాక్టర్ మాలకొండయ్య, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ డాక్టర్ దిరిశాల విజయరాము తదితరులు పాల్గొన్నారు.

కార్మికవర్గ దృక్పథమే మా లక్ష్యం : ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కార్మికవర్గ దృక్పథంతో ముందుకు సాగడమే తమ కర్తవ్యమని ఎమ్మెల్సీ, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తమకు నేర్పిన సిద్ధాంతం అదేనని ఆయన స్పష్టం చేశారు. శ్రీ భజరంగ్ జూట్‌మిల్ కార్మికుడైన మాతంకి స్టాలిన్ బాబు అనారోగ్యంతో బాధపడుతూ ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి వెంటనే ఆసుపత్రికి వెళ్లి అతడిని పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. అతని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ స్టాలిన్ బాబు శ్రీ భజరంగ్ జూట్‌మిల్లులో క్రియాశీలకమైన కార్మికుడని పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో 1996లో తాను వ్యవస్థాపక అధ్యక్షునిగా కార్మిక సంక్షేమ జూట్‌మిల్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేసిన నాటి నుంచి 2004, 2009 సంవత్సరాలలో ప్రభుత్వ కార్మిక శాఖ నిర్వహించిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో గెలుపు వరకు తన వెన్నంటే నిలిచారని వివరించారు. ఆయన పూర్తిగా కుదుటపడి సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా మారాలని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా తాము ఎల్లప్పుడూ ఇటు కార్యకర్తల క్షేమం - అటు కార్మికుల సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ బత్తుల దేవానంద్, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు, జూట్‌మిల్ కార్మికులు గాడిదపాటి కోటేశ్వరరావు, కర్రి సాంబశివరావు, దాసరి మోషే, పార్టీ నేతలు రెడ్డి కోటేశ్వరరావు, ఆలా కిరణ్, చిన్నా తదితరులు ఉన్నారు.

10, 11న వాటర్ షెడ్ మహోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: వాటర్ షెడ్ మహోత్సవం, మిషన్ వాటర్ షెడ్ పునరుత్థాన్ ప్రారంభోత్సవ సభ ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ బుధవారం పరిశీలించారు. ఈ నెల 10,11 తేదీలలో గుంటూరు గ్రామీణ మండలం వెంగళాయ పాలెం గ్రామంలో వాటర్ షెడ్ డెవలప్మెంట్ కాంపొనెంట్-పి.యం.కె.ఎస్.వై కార్యక్రమంలో భాగంగా అమృత్ సరోవర్ చెరువు అభివృద్ధి పనులను పరిశీలించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. వాటర్ షెడ్ మహోత్సవం, మిషన్ వాటర్ షెడ్ పునరుత్థాన్ ప్రారంభోత్సవ సభ" జరిగే లయోలా స్కూల్ ను సందర్శించి, అక్కడ సభకు వచ్చు వాహనాల పార్కింగ్ ఏర్పాట్లపై అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు వెస్ట్ తహసిల్దార్ వెంకటేశ్వర రావు, ఎంపీడీవో, ఏపీడి డ్వామా తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో ఫీల్డ్ ట్రైనింగ్

విశాలాంధ్ర, మైలవరం : ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ ప్రకృతి వ్యవసాయం పద్ధతుల గురించి ఎన్ ఎం ఎన్ ఎఫ్ స్కీం (నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్)ద్వారా బుధవారం 50 మంది కి ఇంటర్నల్ కమిటీ రిసోర్స్ పర్సన్స్ నూతనంగా ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఫీల్డ్ ట్రైనింగ్ లో భాగంగా చెవుటూరు గ్రామంలో రసాయనాలు వాడకుండా ప్రకృతి వ్యవసాయం పరంగా సాగు చేస్తూ మంచి ఫలితాలు ఎలా పొందవచ్చు అనేది,కంభంపాటి రమాదేవి అనే మహిళా రైతు కు చెందిన రెండు ఎకరాల పొలంలో పత్తి విత్తనాలు ఎలా పెట్టుకోవాలో, కషాయాలు ఎలా పిచికారి చేయాలో, ఇన్పుట్స్ లైవ్ డెమో ను ట్రైనీ ఐ సి ఆర్ పి లకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వై శంకర్ నాయక్, రైతులు, నూతన ట్రైనర్స్ పాల్గొన్నారు.

వ్యర్థాలను వేరు చేసి ఇవ్వాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నగర స్వచ్ఛతలో ప్రతి పౌరుడి పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రతి ఇంటి నుండి వచ్చే వ్యర్థాలను తడి, పొడి చెత్తగా వేరు చేసి ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. బుధవారం కమిషనర్ రెడ్డిపాలెం, విజయపురి కాలనీ, అన్నపూర్ణ నగర్, హిమని నగర్, టెలికాం నగర్, రెడ్డిపాలెం, అరండల్ పేట ప్రాంతాల్లో పారిశుధ్యం, అభివృద్ధి పనులను పరిశీలించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ప్రజారోగ్య కార్మికులు కూడా తమకు కేటాయించిన మైక్రో ప్యాకెట్ల వారీగా అన్ని ఇళ్ల నుండి నూరు శాతం చెత్త సేకరణ చేయాలన్నారు. చెత్త సేకరణ విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని పర్యవేక్షణ మెరుగ్గా చేయాలని శానిటేషన్ కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లకు స్పష్టం చేశారు. పర్యటనలో డిఈఈ రమేష్, ఎస్ఎస్ లు ప్రసాద్, ఐజాక్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూ దూరవిద్య యూజీ, పీజీ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం(ఏఎన్‌యూ) దూరవిద్య కేంద్రం పరిధిలో జూలై, ఆగస్టు నెలల్లో నిర్వహించిన వివిధ యూజీ, పీజీ కోర్సుల పరీక్షల ఫలితాలను విశ్వవిద్యాలయ దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు, పరీక్షల విభాగ కోఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్ బుధవారం విడుదల చేశారు. బీబీఎం, బీహెచ్ఎం, బీబీఏ వార్షిక సప్లిమెంటరీ పరీక్షలతో పాటు, ఎంఏ ఇంగ్లీష్, ఎంఏ సోషల్ వర్క్(మొదటి, రెండో, మూడో సెమిస్టర్‌లు), ఎంఏ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్(మూడో సెమిస్టర్), ఎంఏ సోషియాలజీ(నాలుగు సెమిస్టర్‌లు), ఎమ్మెస్సీ ఫిజిక్స్, స్టాటిస్టిక్స్(మొదటి సెమిస్టర్) ఫలితాలను ప్రకటించారు. ఫలితాల రీవాల్యుయేషన్‌కు ఈ నెల 18వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. యూజీ కోర్సులకు ఒక్కో పేపర్‌కు రూ.770, పీజీ కోర్సులకు ఒక్కో పేపర్‌కు రూ.960 చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలు వర్సిటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని సూచించారు. కార్యక్రమంలో పరీక్షల విభాగ డిప్యూటీ రిజిస్ట్రార్ జైనలుద్దీన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు కృష్ణవేణి, కోదండపాణి, సూపరింటెండెంట్ టంకశాల వెంకటేశ్వర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీతోనే డీఎస్సీ అభ్యర్థులకు అన్యాయం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: వైసీపీ నిరంకుశ వైఖరితోనే 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని కూటమి ప్రభుత్వం వారికి తగిన న్యాయం జరిపి క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఉపాధ్యాయ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా డీఎస్సీ 1998 మిగిలిన అభ్యర్థుల సమైక్య అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కలిసి సమస్యలను విన్నవించారు. కూటమి ప్రభుత్వం రాకముందు యువగళంలో పాదయాత్రలో నారా చంద్రబాబు నాయుడుని, తమరిని మేము కలవడం జరిగినదనీ గుర్తు చేశారు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అనేకసార్లు తమరిని ముఖ్యమంత్రిని మాకు సంబంధించిన ఆఫీసర్లను పదే పదే కలవడం జరిగినది. వీరందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని అసెంబ్లీలో నేరుగా తమరిని అడగడం

జరిగినదని పేర్కొన్నారు. తమరు 595 అప్రూవల్ అయ్యున్నవి వాటికి తోడుగా మిగిలిన వారందరికీ కూడా సీఎంతో మాట్లాడి వారికి కచ్చితంగా న్యాయం చేస్తామని అసెంబ్లీలో కూడా తమరు భరోసా ఇవ్వడం జరిగినదని మంత్రి లోకేష్ దృష్టికి తెచ్చారు. ఇటీవల జరిగిన జీవోఎం మీటింగ్‌లో అన్ని టీచరు సంఘాల నాయకులు మాకు ఉద్యోగాలు ఇవ్వాలని తమరిని కోరారని గుర్తు చేయడం జరిగినది. ప్రభుత్వం వచ్చి 17 నెలలు అవుతున్న మాకు ఉద్యోగాలు ఇంకా ఇవ్వలేదు. 60 ఏళ్ళ రిటైర్డ్ అయి ప్రస్తుతం కేవలం 1500 మంది మిగిలి ఉన్నాము. అయితే గత ప్రభుత్వంలో అప్రూవల్స్ మిగిలి ఉన్న పోస్టులు కేవలం 595 పోస్టులు మాత్రమే అధికారులు చూపిస్తున్నరని పేర్కొన్నారు. అవే ఇస్తే దాదాపు 900 మంది రోడ్డును పడిపోతామని, మా అందరికీ ఆత్మహత్యలే శరణ్యమన్నారు. వాటికి తోడుగా అదనంగా మాకు 900 పోస్టులు కలపగా మొత్తం 1500 అభ్యర్థులకు ఈ నెల జరిగే 10వ తేదీ క్యాబినెట్‌లో చర్చకు వచ్చేటట్లు చేయగలరని మంత్రి లోకేష్ ను కోరారు. ఉద్యోగాలు వచ్చిన వెంటనే మా మొదటి నెల జీతం అమరావతి నిర్మాణానికి విరాళముగా ఇవ్వగలమని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

27న సింగపూర్‌కు ఉత్తమ ఉపాధ్యాయులు

మంత్రి నారా లోకేష్

విశాలాంధ్ర-తాడేపల్లి : అధునాతన విద్యావిధానాలపై అధ్యయనానికి రాష్ట్రంలో 78 మంది బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీతలను ఈ నెల 27వ తేదీన సింగపూర్ పంపేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో విద్యాశాఖపై మంత్రి లోకేష్ బుధవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు వారంరోజుల పాటు ఉత్తమ ఉపాధ్యాయులు సింగపూర్‌లోని ప్రముఖ స్కూళ్లను సందర్శించాలి, అక్కడి అధునాతన సాంకేతికలతో అనుసరిస్తున్న బోధనా పద్ధతులు, క్లాసు రూముల్లో వాతావరణం తదితరాలపై పూర్తిస్థాయి అధ్యయనం చేసి, రాష్ట్రంలో విద్యాప్రమాణాల మెరుగుకు మనం ఏం చేయగలమో నివేదిక రూపంలో అందజేయాలని అన్నారు. ఈ నెల 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్టూడెంట్ అసెంబ్లీ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి. గత ఏడాది మాదిరిగానే డిసెంబర్ 5వ తేదీన మెగా పేరెంట్ టీచర్ మీట్‌ను రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలి. ఇందులో ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలి. విద్యార్థుల పనితీరును తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పరిశీలించే విధంగా లీప్ యాప్‌ను డిజైన్ చేశాం, దీనిపై విస్తృతంగా ప్రచారం చెయ్యాలని అన్నారు. డీఈఓ, ఎంఇఓలు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పాఠశాలల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలి. ఈ-ఆఫీసును బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలి. లీప్-1 గైడ్ లైన్స్‌కు అనుగుణంగా ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ)పై వందరోజుల కార్యాచరణను సిద్ధం చేయండి. ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్పులకు ఎంపికకు అవసరమైన 8వ తరగతి విద్యార్థులను చైతన్యపర్చి వారికి ప్రోత్సాహం కల్పించాలని మంత్రి నారా లోకేష్ అధికారులకు సూచించారు. అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు, పబ్లిక్ లైబ్రరీల బలోపేతం, పాఠశాలల్లో డిజిటల్ లైబ్రరీల ఏర్పాటు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. మానవ వనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ విజయ రామరాజు, సమగ్రశిక్ష స్టేట్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మహా పడిపూజలో..మంత్రి లోకేష్

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మహా పడిపూజ కార్యక్రమాన్ని మంత్రి ఆసక్తిగా వీక్షించారు. స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ మధు నంబూద్రి గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, భవానీలతో పాటు పెద్దఎత్తున భక్తులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

8న ప్రపంచ సామాజిక ఆవిష్కరణ దినోత్సవం

విశాలాంధ్ర -విజయవాడ: ప్రపంచ సామాజిక ఆవిష్కరణ దినోత్సవం ఈ నెల 8వ తేదీన దేశవ్యాప్తంగా జరుపుకోనున్నట్లు ప్రముఖ న్యాయవాది, మానవ హక్కుల కార్యకర్త ఎలమందల శ్రీనివాస రావు అన్నారు.బుధవారం గాంధీనగర్ లోని పద్మావతి ఫంక్షన్ హాల్లో హెల్ప్ సంస్థ, క్యాటలిస్ట్ నౌ ఆంధ్రప్రదేశ్ చాప్టర్ సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం 4నుండి 9వ తేదీ వరకు జరుపు కోనున్నట్లు తెలిపారు. విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా సామాజిక ఆవిష్కరణల ప్రాధాన్యాన్ని ప్రోత్సహించడం, వాతావరణ మార్పు, నీటి వనరులు, విద్య అవకాశాలు, సామాజిక న్యాయం వంటి రంగాల్లో మార్పు తీసుకొస్తున్న నాయకులను ముఖ్యంగా కమ్యూనిటీ స్థాయి నుంచి నాయకులను కూడా గుర్తించడం ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ సమావేశంలో హెల్ప్ సంస్థ కార్యదర్శి రామమోహన్ నిమ్మరాజు, విముక్తి రాష్ట్ర నాయకురాలు లక్ష్మి , హెల్ప్ ప్రోగ్రాం మేనేజర్ పవన్ కుమార్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ .భాస్కర రావు , ప్రముఖ వ్యాపార వేత్తలు, సమాజ సేవకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

విశాలాంధ్ర-కృత్తివెన్ను : ఇటీవల సంభవించిన మోంథా తుఫాన్‌లో ప్రమాదవశాత్తూ మరణించిన వ్యక్తి కుటుంబానికి శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ 5 లక్షల రూపాయలు చెక్కును అందించారు. పీతలాం గ్రామానికి చెందిన కొయ్యి సుబ్బారావు తుఫాన్లో చెట్టు మీద పడి మరణించిన సంగతి తెలిసిందే. బుధవారం శాసనసభ్యులు సుబ్బారావు భార్యకు 5 లక్షల రూపాయల చెక్కును ప్రభుత్వం తరపున అందించారు. కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని శాసన సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శశి కుమార్, ఏఎంసి చైర్మన్ ఒడుగు తులసి రావు, టిడిపి మండల అధ్యక్షుడు నాగిడి చెన్నకేశవరావు, చేకూరు వెంకటరావు, సురగాని బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు

జిల్లా కబడ్డీ జట్టుకు ఎంపికైన విద్యార్థులు

విశాలాంధ్ర-విస్సన్నపేట : స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ ఆధ్వర్యంలో మండలంలోని నరసాపురం జెడ్పీ పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి అండర్-14 విభాగం కబడ్డీ క్రీడలకు తమ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం ఎస్.శోభలత తెలిపారు. వి.చందు, ఇ.చేతన, ఎన్.ఉమాదేవి, కె.ప్రసన్న ఎంపికైనట్లు ఆమె వివరించారు. ఎంపికైన విద్యార్థులను, వారికి శిక్షకునిగా వ్యవహరించిన పీఈటీ ఎం.రమేష్‌ను ఈ సందర్భంగా హెచ్ఎం శోభాలతతోపాటు, గ్రామ ప్రముఖుడు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు అభినందించారు.

ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలి

విశాలాంధ్ర - కంకిపాడు : ఉపాధ్యాయులను టెట్ నుంచి నిర్ణయించాలని ఎస్ టియుపీకే ఇమ్మానియేలు ప్రభుత్వాన్ని కోరారు. పెనమలూరు మండలంలో రెండవ విడత సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు తో పాటు విదుదల చేయాలని ఐఆర్ 30శాతం ప్రకటించాలని ప్రేయసి కమిటీ వేసి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలని కార్యక్రమాలకు ఉపయో గించరాదని యాపుల భారం తగ్గించాలని కోరారు. ఎస్టియు జిల్లా ఉపాధ్యక్షులు పివి కృష్ణమోహన్ పెనమలూరు మండల ప్రతినిధులు ఎన్ సుధాకర్ ప్రభు కుమార్ ఎం శ్రీనివాసరావు ఎం మాధవరావు ఏ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అమ్మవారికి కంఠాభరణం హారం బహూకరణ

విశాలాంధ్ర-పెడన : పెడన పట్టణంలో వేంచేసి యున్న శ్రీ శ్యామలాంబ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆలయంలో పవిత్ర కార్తీక మాసం పౌర్ణమి రోజున పురస్కరించుకొని కొత్తపేట వాస్తవ్యులు కారుపర్తి.కోట శ్యామల, విఘ్నేశ్వరరావు మాధవి లత దంపతుల కుమార్తె డాక్టర్ ఐశ్వర్య అమ్మవారికి రజిత కంఠాభరణం మరియు రజిత హారము అమ్మవారికి బహూకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ బొద్దు దీక్షనందుడు, అగస్త్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ బళ్ళ. ప్రసాద్, సభ్యులు పులి రవీంద్రనాథ్, బూసం. నాగరాజు, వీణం. శ్రీనివాస్, కర్ర. మోహన,బట్ట. బాల, కొసనం. భార్గవ్, బట్ట. శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

బాడీ బిల్డింగ్ పోటీల్లో ప్రశాంత్‌కి ప్రథమ స్థానం

విశాలాంధ్ర -మచిలీపట్నం టౌన్ : మచిలీపట్నం యువకుడు బీరం శశి నాగ ప్రశాంత్ రాష్ట్ర స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలలో ప్రథమ స్థానం దక్కించుకుని పట్టణ గర్వకారణంగా నిలిచాడు. గుంటూరు జిల్లా లక్ష్మీపురంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివారం (నవంబర్ 2న) జరిగిన 2వ మిస్టర్ ఆంధ్ర ఓపెన్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్ 2025లో ప్రశాంత్ తన ప్రతిభను చాటుకున్నాడు. 65 కిలోల బరువుతో మెన్స్ ఫిజిక్ విభాగంలో పోటీ పడి ప్రశాంత్ మొదటి స్థానం సాధించాడు. ఈ విజయంతో గోల్డ్ మెడల్, నగదు బహుమతి, ట్రోఫీ షీల్డ్ అందుకున్నాడు. రాష్ట్ర స్థాయిలో సాధించిన ఈ విజయం మచిలీపట్నం యువతలో ఫిట్‌నెస్ మరియు బాడీ బిల్డింగ్ పట్ల ఆసక్తిని మరింత పెంచిందని స్థానిక క్రీడాభిమానులు అభినందించారు.

కంప్యూటర్ ల్యాబ్ రూమ్ పనులు పరిశీలన

విశాలాంధ్ర-తాడేపల్లి : వడ్డేశ్వరం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నూతనంగా ఏర్పాటు చేయనున్న కంప్యూటర్ ల్యాబ్ రూమ్ పనులను బుధవారం వడ్డేశ్వరం ప్రభుత్వ పాఠశాల ప్రధానో పాధ్యాయులు కాకుమాను జోజప్ప పర్యవేక్షించారు. పనులు ఎంతవరకు వచ్చినవి అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 16వ తేదీన బాలల దినోత్సవం నాటికి కంప్యూటర్ ల్యాబ్ రూమ్‌ను సిద్ధం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. కంప్యూటర్ యుగంలో విద్యార్థులు చదువుకోవడానికి అన్ని విధాలుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని పేర్కొన్నారు.

ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు పెంచాలి

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. విజయలక్ష్మి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం డీఎంహెచ్ఓ అధ్యక్షతన జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి ప్రస్తుతం ఆసుపత్రుల వారీగా జరుగుతున్న ప్రసవాలను సమీక్షించి వాటిని పెంచుటకు సభ్యులు పరివాహిక ప్రాంతం నుంచి గర్భిణీ స్త్రీలను దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రం, తెనాలి జిల్లా ఆసుపత్రి మరియు జిజిహెచ్ లకు అనుసంధానం చేస్తూ ప్రణాళిక తయారు చేసుకుని, ప్రోగ్రాం ఆఫీసర్ల వారీగా సమీక్షలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు పెంచడంలో ప్రతి పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, బాధ్యత వహించి, ప్రసవ తేదీల పట్టికలు తయారు చేసుకొని, వారిని ఏ ప్రభుత్వ ఆసుపత్రికి మ్యాపింగ్ చేశారో, అక్కడికి వెళ్లి సుఖప్రసవం అయ్యేలా బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. డిసి హెచ్ఎస్ డాక్టర్ రంగారావు మాట్లాడుతూ వైద్య విధాన పరిషత్ పరిధిలోని సామాజిక ఆరోగ్య కేంద్రాలైన ప్రత్తిపాడు, కొల్లిపర, పొన్నూరులలో నెలకు 50కి తగ్గకుండా ప్రసవాలు నిర్వహించాలని సంబంధిత సూపరింటెండెంట్ లకు ఆదేశించారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ మాట్లాడుతూ గుంటూరు పట్టణంలోని ప్రతి పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు ఈడిడి లిస్ట్ ప్రకారం గర్భిణీ స్త్రీలను, జిజి హెచ్‌కు కాన్పుకు పంపాలని, అవసరమైతే పట్టణ ఆరోగ్య కేంద్రాలకు, గర్భిణీ స్త్రీల పరీక్షల కోసం, జిజిహెచ్ లోని గర్భకోశ వైద్య నిపుణులను, అందుబాటులో ఉంచుతామని, ఈ అవకాశాన్ని వారు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఎ. శ్రావణ్ బాబు, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఈ. అన్నపూర్ణ, డాక్టర్ రోహిణి రత్నశ్రీ, డాక్టర్ సౌభాగ్య వాణి, జిల్లా ఆసుపత్రి, తెనాలి సూపరింటెండెంట్, సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్లు డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ ఫిరోజ్ ఖాన్, వైద్యులు డాక్టర్ రెహమత, డాక్టర్ ప్రియాంక, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.